

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 7 | మే | 2025 | పేజీలు : 19


## శ్రీ భద్రకాళి అమ్మవారికి బలి ఉత్సవం



8 లో

## ములుగు జడ్పీ కార్యాలయంపై ఏసీబీ రైడ్



2 లో

## మలిన జల శుద్ధి కేంద్రాల అభివృద్ధి ప్రోత్సాహక నిధులు

కేంద్ర గృహ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ సెక్రటరీ థిల్లాన్

జల్ హీ అమృత్' కార్యక్రమం పై డిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్



7 లో



# సరస్వతీ పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు చేయండి

- లక్షలాదిగా వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలి
- రవాణా, పారిశుద్ధ్యం, భద్రతా, వైద్యం, ప్రచార చర్యలు పక్కాగా ఉండాలి
- గతంలో సమ్మక్క - సారక్క ఇతర దైవ కార్యాల అనుభవాలతో ఏర్పాట్లు చేయాలి
- చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు రావొద్దు
- పెండింగ్ ఇంజినీరింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు
- సమీక్షా సమావేశంలో పాల్గొన్న సీఎస్, డీజీపీ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరె

భూపాలపల్లి సూర్య ప్రతినిధి, మే 06, మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే 'అంతర్వాహిని' సరస్వతీ నదీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా యంత్రాంగానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ, పరిశ్రమలు, చేనేత శాఖల మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం మంత్రి సురేఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలపై డా బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో దేవాదాయశాఖ మంత్రి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ పుష్కరాల కు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర

మిగతా 2లో..



2 లో

# లాఅండ్ఆర్డర్ ఎటు పోతోంది.!?

నడిరోడ్డుపై మహిళపై గొడ్డలితో దాడి

కాటారం పోలీస్ స్టేషన్ ఎదుటే చోటు చేసుకున్న ఘటన

# విద్యుత్‌తో అన్నదాతలకు పొంచి ఉన్న ప్రమాదం

నిర్లక్ష్యపు నీడలో నడికుడ విద్యుత్ శాఖ అధికారులు

సమస్యలకు స్పందించని మండల విద్యుత్ శాఖ అధికారి



2 లో

# సరస్వతీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయండి

మొదటి పేజీ తరువాయి..

రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు వస్తారని తెలిపారు. సరస్వతీ నది పుష్కరాలు బృహస్పతి మిథున రాశి ( మిథునరాశి )లోకి ప్రవేశించినప్పటి నుండి 12 రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో వచ్చిన పుష్కరాలు తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడిన తర్వాత వచ్చాయని అన్నారు. 2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతాయని, అప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని స్పష్టం చేశారు. మరుసటి రోజు సూర్యోదయం నుంచి భక్తులు పుష్కర పుణ్యస్నానాలు ఆచరిస్తారని తెలిపారు. ఈ పుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్ల వివరాలు భక్తులకు సమగ్రంగా తెలిపేందుకు కాళేశ్వరం సరస్వతి పుష్కరాల వెబ్ పోర్టల్, మొబైల్ యాప్ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల ప్రారంభించారు. సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులు, యాత్రికులకు సంబంధించిన వివరాలు తెలిపేందుకు వాటిని ప్రారంభించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. 'సరస్వతీ పుష్కరాలు' పండుగకు స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతం గా చేపట్టినట్లు మంత్రులు తెలిపారు. చిన్న చిన్న పనులు పెండింగ్ లో ఉన్నాయని. అవి కూడా పుష్కరాలు ప్రారంభం అయ్యేలోగా పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు.





ఈ పుష్కరాలు విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చాలా క్రీయాశీలకంగా పని చేస్తుందన్నారు. సమ్మక్క సారక్క జాతర, కొమురవెల్లి కల్యాణం, భద్రాచలం కల్యాణం మాదిరిగా ఈ పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. చలువ పందిళ్లు, టెంట్లు, శాశ్వత మరుగుదొడ్ల ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు వివరించారు. కాళేశ్వరంకు సంబంధించిన వివరాలన్నీ వెబ్ సైట్, యాప్ ద్వారా తెలియ జేయాలన్నారు. ఆర్టీసీ బస్సులను విస్తృతంగా నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన ఉచిత బస్సు పథకం ద్వారా దేవాదాయ శాఖకు ఆదాయం చేకూరిందని, మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నట్టు మంత్రి కొండా సురేఖ వివరించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని మంత్రి సురేఖ సూచించారు. 'ఉత్తరాన ప్రయాగ వద్ద, దక్షిణ భారతంలో కేవలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మాత్రమే సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని మంత్రి కొండా తెలిపారు. పవిత్ర సరస్వతీ పుష్కర స్నానం చేసిన వారికి సమస్త పాపములు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వాసిస్తారని ఆమె తెలిపారు.

## పీఠాధిపతులో పవిత్ర పుష్కర స్నానం

సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు ఒక పీఠాధిపతి ఈ పుష్కర స్నానం చేయనున్నట్టు మంత్రి కొండా తెలిపారు. పుష్కర ప్రారంభం మే 15, 16వ తేదీన శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠం, రంగంపేట, మెదక్ నుంచి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామిలు పాల్గొని సరస్వతి పుష్కరాలను ప్రారంభిస్తారన్నారు. ఈ సమీక్షా సమావేశంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, సీఎస్ రామకృష్ణరావు, డీజీపీ జితేందర్, దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఆర్ అండ్ బీ ప్రిన్స్ పల్ సెక్రటరీ వికాస్ రాజ్, పంచాయతి రాజ్ గ్రామీణాభివృద్ధి సెక్రటరీ లోకేష్. కుమార్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే ఇతర శాఖల ఉన్నతాధికారులు, ఆలయ ఈఓ మహేశ్, ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌తో అన్నదాతలకు పొంచి ఉన్న ప్రమాదం



నడి కూడ మే 6 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ సమస్యలతో విద్యుత్ స్తంభాలు కిందికి వంగి విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయని గత కొన్ని నెలల నుండి పలు గ్రామాల అన్నదాతలు మరియు పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ మండల విద్యుత్ శాఖ అధికారికి ఎన్నిసార్లు ఫోన్ చేసిన ఫోన్ ఎత్తకుండా నిర్లక్ష్యం చేయడం జరుగుతుందని పలు గ్రామాల అన్నదాతలు గ్రామాల ప్రజలు విద్యుత్ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ముస్తాలపల్లి గ్రామం ప్రారంభంలోనే అన్నదాతల పంట చేనులో విద్యుత్ తో అన్నదాతలకు పెద్ద పెను ప్రమాదం కలిగి ఉంది గత కొన్ని నెలలుగా విద్యుత్ స్తంభం వంగి విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతూ కనబడుతున్నది . విద్యుత్ వైర్ల వలన అన్నదాతలకు ప్రమాదం కలిగి ఉన్న విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటివరకు పట్టించుకున్న దాఖలాలు లేవు. అదే కాకుండా మండలంలోని పలు గ్రామాలలో ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తిన మండల విద్యుత్ శాఖ అధికారికి మరియు ఇతర విద్యుత్ శాఖ అధికారులకు ఎవరికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ కు స్పందన ఉండదని సమస్యలు తెలుసుకునే వారే లేరని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో కరెంటు పోయిన ఎప్పుడు వస్తుంది అని అడగడానికి ఫోన్ చేసినా ఫోన్ కు స్పందించే విద్యుత్ శాఖ అధికారులే కరువయ్యారని అన్నారు. .వర్షాకాలం ప్రారంభం కాకముందే విద్యుత్ శాఖ అధికారులు పంట పొలాల్లో ఉన్న విద్యుత్ స్తంభాలను పరిశీలించి కిందికి వేలాడబడిన విద్యుత్ వైర్లను స్తంభాలను సరిచేసి అన్నదాతలను ప్రాణహాని నుండి కాపాడి ఆదుకోవాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ శాఖ అధికారులపై జిల్లా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మరోసారి ఇలాంటి నిర్లక్ష్యం వహించకుండా చూసుకోవాలని పలువురు అన్నదాతలు వాపోతున్నారు. నడికుడ మండల విద్యుత్ శాఖ అధికారిని ఫోన్ ద్వారా వివరణ కోరగా. ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ కు స్పందించని విద్యుత్ శాఖ అధికారి.

### ములుగు జడ్పీ కార్యాలయంపై

## ఏసీబీ రైడ్

ములుగు, సూర్య ప్రతినిధి మే 6 (మేజర్ న్యూస్): సహ ఉద్యోగి అనే కనికరం లేకుండా లంచం అడిగాడు ఓ అధికారి. తనకు రావాల్సిన సెలవుల డబ్బులు కోసం బిల్లు చేయాలని అడిగితే తనకు రూ.60వేలు లంచం ఇవ్వాల్సిందేనని పట్టుబట్టాడు. దీంతో బాధితుడు ఏసీబీకి పట్టించాడు. ఈ సంఘటన ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. అందుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ సాంబయ్య మీడియాకు వెల్లడించారు. ములుగులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో గాదెగోని సుధాకర్ సూపరింటెండెంట్ గా పనిచేస్తున్నాడు. అదే కార్యాలయంలో వెంకటేష్ అనే ఉద్యోగి జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. అయితే కొన్ని నెలలు మెడికల్ లీవ్ తీసుకున్న ఉద్యోగి తనకు రావాల్సిన మెడికల్ లీవుల జీతంకు సంబంధించి బిల్లులను సిద్ధం చేసి ఎస్టీవో కార్యాలయానికి సమర్పించాలని సూపరింటెండెంట్ కు విజ్ఞప్తి చేశాడు. అందుకు గాను సూపరింటెండెంట్ సదరు ఉద్యోగిని 60వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. మొదట సూపరింటెండెంట్ కు 20వేలు, మరో ఉద్యోగిని సౌమ్యకు అదనంగా 5వేలు ఇవ్వాలని తెలిపాడు. మిగిలిన రూ.40వేలు బిల్లు సాంక్షన్ అయ్యాక ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. న్యాయంగా తనకు రావాల్సిన డబ్బులకు సంబంధించి బిల్లు చేయమంటే లంచం అడగడంపట్ల విసిగిపోయిన ఉద్యోగి వెంకటేష్ వరంగల్ రేంజ్ ఏసీబీ అధికారులను సంప్రదించాడు. మంగళవారం ములుగు జడ్పీ కార్యాలయంలో 25వేల లంచం తీసుకుంటుండగా సూపరింటెండెంట్ జి.సుధాకర్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. సుధాకర్ తోపాటు ఉద్యోగిని సౌమ్యను అదుపులోకి తీసుకొని విచారించారు. ప్రత్యేకంగా కెమికల్స్ పరీక్షలు నిర్వహించి లంచం తీసుకోవడాన్ని ధృవీకరించుకొని ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని, వారి నుంచి రూ.25వేలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. బుధవారం వారిని ఏసీబీ కోర్టులో హాజరుపరుచనున్నట్లు డీఎస్పీ సాంబయ్య తెలిపారు. ఉద్యోగికి నిజాయితీగా పని చేయాల్సిన ఉద్యోగులు సాటి ఉద్యోగి వద్ద లంచం తీసుకోవడంతో వారిని అరెస్ట్ చేశామన్నారు. విచారణ కొనసాగుతుందన్నారు. కాగా, ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ అధికారులకు సమాచారం ఇవ్వాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1064కు గానీ, లేదా 9440446106 నెంబరులో సంప్రదించవచ్చని తెలిపారు. ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## లాఅండ్ఆర్డర్ ఎటు పోతోంది.!?



కాటారం, మే 06, మేజర్ సూర్య న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ స్టేషన్ సమీపంలో అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. పట్టపగలే నడిరోడ్డుపై అందరూ చూస్తుండగా మహిళపై గొడ్డలితో కిరాతకంగా దాడి చేసిన ఘటన సంచలనంగా మారింది. వివరాల్లోకి వెళితే దేవరాంపల్లి గ్రామానికి చెందిన మారపాక లచ్చక్క (45) అనే మహిళ మారపాక సారయ్యను హత్య చేసిన కేసులో నిందితురాలు. ఆమె అరెస్టు కాగా గత కొన్ని రోజుల క్రితం కండిషన్ బెయిల్ పై బయటకు వచ్చారు. ప్రతి మంగళవారం కాటారం పోలీస్ స్టేషన్ కు వచ్చి హాజరు వేసుకోవాల్సి ఉంది. ప్రతిసారి లాగే పోలీస్ స్టేషన్కు వచ్చి తిరిగి ఇంటికి వెళుతుండగా అక్కడే ఆమె కోసం కాపు కాసిన మారపాక సారయ్య కొడుకు మారపాక అంజి అనే వ్యక్తి ఒక్కసారిగా గొడ్డలితో దాడి చేశాడు. గతంలో భూ తగాదా నేపథ్యంలో తండ్రి మారపాక సారయ్యను చంపారని కోపంతో దానికి ప్రతీకారంగా అంజి పగ తీర్చుకునేందుకు పథకం రచించి పోలీస్ స్టేషన్ ముందే చంపి లొంగిపోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. లచ్చక్క పై దాడి చేస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు అడ్డగించి ఆపడంతో గాయాలతో బయటపడినట్లు తెలుస్తుంది. లచ్చక పరిస్థితి విషమంగా ఉండడంతో భూపాలపల్లి లోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు.

### ట్రాక్ తప్పుతున్న లా అండ్ ఆర్డర్

కాటారం డివిజన్ పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్ గతి తప్పుతున్నది. ప్రధానంగా భూ తగాదాలు, దొంగతనాలు, ఆర్థిక సంబంధాలు, క్షణికావేశం, ఆదిపత్యం కోసమే నేరాలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. పొలిటికల్ సపోర్టుతో పోస్టు తెచ్చు కున్న కొందరు అధికారులు రోజువారి సంపాదన పైనే దృష్టి పెడుతున్నారని, ఉన్నం తకాలం ఏదో అలా పనిచేసుకున్నామని ధోరణే తప్ప నేరాల అదుపునకు నిఘా పెట్టడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నేరాల నియంత్రణ విషయమై ఎస్పీ కిరణ్ ఖరే కఠినంగా ఉన్నప్పటికీ కిందిస్థాయి అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి. తీవ్రమైన కేసుల దర్యాప్తు విషయంలో సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నెలల తరబడి నిందితులను పట్టుకోవడం లేదని తెలుస్తుంది.

# వేతనాలు లేక ఫీల్డ్ అసిస్టెంట్ల ఇక్కట్లు

### జీతాలు రాక పస్తులుంటున్న ఎఫ్ఎలు
### కుటుంబ పోషణ కోసం అప్పులు
### ఇబ్బందులు పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లు



నెల్లికుదురుమే6మేజర్ న్యూస్(సూర్య): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు రాక అనేక అవస్థలు పడుతున్నారు. నెలల తరబడి జీతాలు పెండింగ్లో ఉండటంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలో 21 మంది ఫీల్ అసిస్టెంట్లు విధులు నిర్వహిస్తున్నారు. రోజు వారి హాజరు నమోదు చేయడం వీరి విధి. అలాగేఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనుల వివరాలను సైతంకేంద్ర ప్రభుత్వ యాప్లో రోజు వారి హాజరు, పనిచేసిన వారి



వివరాలు, క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లిన మోదు చేయాల్సి ఉంటుంది. కాగా ఐదారు నెలలుగా తమ వేతనాలు రాక పస్తులు ఉంటున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా తాము కూలీల వద్దకు వెళ్లి అనేక విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి కూలీల నుంచి పైస్థాయి అధికారుల వరకు చేసేపనులను జవాబుదారితనంగా ఉంటున్నామనిచెప్పారు. అలాగే ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్నఏపీఓలకు సైతం నిధులు విడుదల చేయక వారికి సైతం వేతనా లుఅందలేదు. ఉపాధి హామీ విధులు నిర్వహిస్తున్న వారి పెండింగ్ వేతనాలు త్వరగా ఖాతాల్లో జమ చేయడం లేదు. నెలల కొద్ది పెండింగ్లో ఉండటం వల్ల తమ కుటుంబ ఆర్థిక సమస్యలు తీర్చలేక పోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఉపాధిహామీ పథకంలో భాగంగా విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు,ఏపీఓలకు సైతం వెంటనే వేతనాలు ఇవ్వాలని ఎఫ్ఎలు డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తమ వెతలు తీర్చాలని వేడుకుంటున్నారు.

**మూడు నెలలుగా జీతాలు లేవు...**



మండలఫీల్ అసిస్టెంట్ల సంఘం అధ్య క్షుడు గుగులోతు బిక్షం మాకు జీతాలు పడక మూడు నెలలు అవుతుందని, మేముఉపాధి హామీ పథకం నమ్ముకుని పనిచేస్తూఇబ్బం దులకు గురవుతున్నామని అన్నారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు.

## కామ్రేడ్ ఓంకార్ శతజయంతి సభ పోస్టర్ ఆవిష్కరణ



గీసుగొండ మే 06 మేజర్ న్యూస్ (సూర్య): ఈనెల 12 వ తేదీన సాయంత్రం 4 గం లకు అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి సభలో ప్రజలు ,ప్రజాతంత్ర వాదులు,మేదావులు ,కవులు ,కళాకారులు, విద్యార్థి, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎంసి పి ఐ(యు) గీసుగొండ మండల కమిటీ కార్యదర్శి కామ్రేడ్ గోనే కుమారస్వామి పిలుపునిచ్చారు.తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,శాసనసభ్యులు అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి సభ పోస్టర్ ను మంగళవారం మచ్చాపురం ఓంకార్ స్థూపం వద్ద ఎంసి పి ఐ(యు) నాయకులు ఆవిష్కరించారు.మంద రవి,మండల కార్యదర్శి కామ్రేడ్ కనకం సంధ్య,వరంగల్ డివిజన్ కమిటీ సభ్యులు సోమిరెడ్డి రవి,మండల సహాయ కార్యదర్శి గూడ సురేష్,పులిచెర్ సుధాకర్,చలమల్ల గోపాల్,కల్వచర్ల చంద్రమౌళి,రాజు ,రవీందర్ ,సతీష్ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా భాగిర్తిపేట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

### ఆడబిడ్డ వివాహాది ఖర్చులకు క్వింటాల్ బియ్యం, నగదు వితరణ



రేగొండ,మే 06, మేజర్ న్యూస్ (సూర్య) : నిరుపేద కుటుంబానికి చెందిన ఆడబిడ్డ వివాహానికి కాంగ్రెస్ గ్రామ కమిటీ శ్రేణులు క్వింటాల్ బియ్యం నగదు వితరణ చేసి అండగా నిలిచారు. మంగళవారం మండలంలోని భాగిర్తిపేట గ్రామానికి చెందిన దాసరి సంతోష, కీ.శే.దాసరి రాజయ్య దంపతుల చిన్న కూతురు సంగీత వివాహానికి కాంగ్రెస్ గ్రామ కమిటీ శ్రేణులు క్వింటాల్ బియ్యం, రూ.6500 నగదు, వివాహానికి కావాల్సిన వంట సామాగ్రి అందించి తమ దాతృత్వాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఇంకా ముందు ముందు ఏ విధమైన అవసరం ఉన్న మేము అండగా ఉంటాం అంటూ ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పెళ్లి కూతురు సంగీతకి వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వితరణ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం వెంకటస్వామి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి సాబీర్ అలీ, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పెండెల ఉపేందర్, హనుమన్ ఆలయా కమిటి చైర్మన్ మాటూరి తిరుపతి గౌడ్, దడిగేల దేవేందర్, పసునూటి ఓదెల మల్లయ్య, కోటంచ ఆలయ కమిటీ డైరెక్టర్ బండి మల్లయ్య, శ్రీపతి రవి, దొగ్గెల రవి, పసుల సంపత్,యూత్ నాయకులు జీవన్, కిరణ్,జక్కి పాల్గొన్నారు. తమ కుటుంబ ఆర్థిక పరిస్థితి చూసి సాయం చేయడానికి ముందుకు వచ్చిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు సంగీత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆడబిడ్డకు అండగా సాయం చేయడానికి ముందుకు వచ్చి ఆ కుటుంబానికి వెన్ను దన్నుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీని, నాయకులను భాగిర్తిపేట గ్రామ ప్రజలు అభినందించారు.



## మామూనూర్ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 0 6, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ మంగళవారం మామూనూర్ డివిజన్ పరిధిలోని మా మూనూర్, ఏనుమాముల, గీసుగొండ పోలీస్ స్టేషన్లను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా మామూనూర్ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్పెక్టర్ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదు అవుతున్నాయి, స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు ఉన్నాయి, సెక్టార్వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్వారిగా బ్లూకోలట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని. ట్రై సిటి పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని తెలిపారు.నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనార్ ఏసిపి తిరుపతి ఇన్స్పెక్టర్లు రమేష్, రాఘవేందర్, మహేందర్ తో పాటు స్టేషన్ ఎస్.ఐలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్




వర్ధన్నపేట మే 6, మేజర్ న్యూస్ సూర్య:వర్ధన్నపేట నియోజకవర్గం ఐనవోలు మండలం వనమాల కనపర్తి గ్రామానికి చెందిన సింగారపు దేవానందం, అదే గ్రామానికి చెందిన మడ్డి మల్లికాంబ , నందనం గ్రామానికి దొనికెన చిన్న కొమురయ్య లు ఇటీవల వివిధ కారణాలతో మరణించగా వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ మంగళవారం సింగారపు మాణిక్య, మడ్డి శంకర్, దొనికెన రవీందర్ ల నివాసాలకు వెళ్లి చిత్రపటాలకు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యపరచి ఓదార్చారు. అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట పార్టీ కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు, తదితరులు ఉన్నారు.



అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనులను

# నెలాఖరులోగా పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష**



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 06, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో వివిధ వసతుల కల్పనకు చేపట్టిన అభివృద్ధి పనులను ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనుల పురోగతిని గురించి జిల్లా కలెక్టర్ కు అధికారులు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన విద్యుత్తు, తాగునీరు, టాయిలెట్స్ పనులను పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఈజీఎస్ ద్వారా చేపట్టిన కిచెన్ షెడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని అధికారులన ఆదేశించారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, సీడిపి ఓలు పాల్గొన్నారు.




# గ్రీన్ షేడ్ నెట్ లను సరి చేసుకోవాలి




పర్వతగిరి ( మే 6) సూర్య న్యూస్: సోమవారం రాత్రి భారీగా వచ్చిన ఈదురు గాలుల వలన మండలంలోని నర్సరీలపై వేసిన షెడ్ నెట్లు చల్లాచెదురు అయినాయి. అయినందున మంగళవారం రోజు ఎంపీడీవో శంకర్ నాయక్ ఎంపీ ఓ పాక శ్రీనివాసులు పర్వతగిరి మండల నర్సరీని సందర్శించి అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు షేడే నెట్ లను సరి చేసుకోవాల్సిందిగా సూచనలు ఇచ్చినారు.అదేవిధంగా కాంపోస్టు షెడ్ను సందర్శించి కాంపోస్టు తయారీ విధానాన్ని గమనించారు సూచనలు కూడా ఇచ్చారు.

# విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు కృషి చేయాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద**

వర్ధన్నపేట మే 06 మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు వేసవిలో సమయాన్ని వృధా చేసుకోకుండా క్రమశిక్షణను అలవర్చుకొని చదువుతో పాటు , కమ్యూనికేషన్ స్కిల్స్ను మెరుగుపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య శారద కోరారు. మంగళవారం వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల, వర్ధన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ తరగతులను కలెక్టర్ సత్య శారద, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి రామ్ రెడ్డి, వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్, ఎంపీడీవో వెంకటరమణ లతో కలిసి సందర్శించారు. వర్ధన్నపేట జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో





విద్యార్థులు చెస్ ఆడుతుంటే వారితో ముచ్చటించారు. కట్ర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వేసిన యోగా ఆసనాలను తిలకించి అభి నందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూ చించారు. విద్యార్థులు వేసవిలో సమయాన్ని వృధా చేసుకోకుండా క్రమశిక్షణ ను అలవర్చుకొని చదువుతోపాటు , కమ్యూనికేషన్ స్కిల్స్ను మెరుగుపరు చుకోవాలని సూచించారు. డాన్స్, ఇండోర్ గేమ్స్, బేసిక్ మ్యాథమెటిక్స్ స్కిల్స్ ,ఆర్ట్ క్రాఫ్ట్స్, జీవన నైపుణ్యాలలో మేలుకువలు ఎంతో అవసరం అన్నారు. ప్రతి విద్యార్థిలో అనేక నైపుణ్యాలు దాగి ఉంటాయని, వాటిని వెలికి తీసినప్పుడే ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని అన్నారు. వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని విద్యార్థులను కోరారు . ఈ కార్యక్రమంలో ఎంపీఓ ధనలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యా యులు రంగా అనిల్ కుమార్, పర్వత రమణారావు, బరిగల దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేద కుటుంబాల కు పక్కా ఇండ్లు నిర్మాణం

**త్రాగునీరు సరఫరాలో ఆటంకం కలగకుండా చూడాలి**

**రాజీవ్ యువ వికాసం పథకం బ్యాంకులకు జాబితాను పంపాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**పథకాల అమలుపై సమీక్షా సమావేశం**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 6,మేజర్ న్యూస్ (సూర్య): అర్హులైన నిరుపేద కుటుంబాలకు పక్కా ఇండ్ల ను కేటాయించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు.మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, లతో కలిసి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఇందిరమ్మ ఇండ్లు, త్రాగునీరు సరఫరా, రాజీవ్ యువ వికాసం పథకం తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్, పంచాయతీ విస్తరణ అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం అర్హులైన నిరుపేద కుటుంబాలకు పక్కా ఇండ్లు నిర్మాణం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలు తీసుకున్న సూచనలు నిబంధనల ప్రకారం సర్వే, వెరిఫికేషన్ చేసి అర్హులైన వారిని గుర్తించి చెక్ లిస్ట్ ప్రకారం సరి చూసుకోవాలన్నారు. జిల్లాలో వేసవి కాలం నేపథ్యంలో ప్రజలకు త్రాగునీరు సరఫరాలో ఆటంకం కలగకుండా చూసుకోవాలని, అవసరం ఉన్న చోట స్థానిక వాటర్ సోర్సెస్లను వాటర్ ట్యాంకర్లను హైర్ చేసుకుని వినియోగించుకోవాలన్నారు. మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయితీరాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పైప్ లైన్లు డ్యామేజ్ కాకుండా చర్యలు తీసుకోవాలని, నీరువృధా కాకుండా చూసుకోవాలన్నారు.ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. వాటర్, ఓవర్ హెడ్ ట్యాంకర్లు ద్వారా క్లోరినేషన్ చేసి నీరు సరఫరా చేయాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో మిషన్ భగీరథ నీరు ఓపెన్ వెల్స్ నల్లా ద్వారా వచ్చే నీరు వృధా కాకుండా వాటర్ మెన్ ల ద్వారా నిరంత పర్యవేక్షణ చేయాలన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతి, యువకుల హార్డ్ కాపీలను పరిశీలించి బ్యాంకులకు జాబితాను పంపాలని, ప్రభుత్వ సూచనల ప్రకారం లబ్ధిదారులకు వేగంగా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సేవలను అందించాలన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎస్బీఎం ) నిధుల ద్వారా గ్రామీణా, పట్టణ ప్రాంతాల్లో టాయిలెట్స్, ఇంకుడు గుంతలు, నిర్మించాలని, ప్రభుత్వ సంస్థలలో అవసరం ఉన్న చోట్ల కమ్యూనిటీ సోక్పిట్స్ , జిల్లాలోని కొత్త గ్రామపంచాయతీలలో సెగ్రిగేషన్ షెడ్స్ నిర్మాణం కోసం ప్రతి పదాలను పంపాలన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా చేపట్టే ప్రతీ కార్యక్రమాలను పక్కగా నిర్వహించాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఓ హరిప్రసాద్, బీసీ, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అధికారులు నరసింహ స్వామి, శ్రీనివాస్ రావు, శ్రీనివాస్, హౌజింగ్ పిడి రాజయ్య, తొర్రూరు, మరిపెడ, డోర్నకల్ , మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్లు శాంతికుమార్, నరేష్ రెడ్డి, ఉదయ్, డిఈ ఉంపేందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, ఎంపీడీవోలు, ఎంపీఓలు , తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



వర్ధన్నపేట, మే 06, మేజర్ న్యూస్ సూర్య: భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మంగళవారం వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి, దివిటిపల్లి గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. భూభారతి చట్టంపై అవగాహన కల్పించి, వారికున్న సందేహాలను నివృత్తి చేశారు.భూ సంబంధిత సమస్యలు ఉన్నవారు నిర్ణీత ప్రొఫార్మాలో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకరించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఫార్మార్ రిజిస్ట్రర్ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించి, వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని తెలిపారు. సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు విస్తీర్ణం హెచ్చుతగ్గులు వారసత్వ భూములు భూ స్వభావం, తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం వంటి వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. దమ్మన్నపేట ధాన్యం కొనుగోలు కేంద్ర కలెక్టర్ పరిశీలన.దమ్మన్నపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిబ్బంది పనితీరు ధాన్యం నాణ్యత రైతుల అవసరాలు, డబ్బుల చెల్లింపు తదితర అంశాలను పరిశీలించారు. కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, తాగునీటి అందుబాటులో ఉండాలన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యదర్శికంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు.సమస్యలు ఉన్నాయని ధాన్యం ఎగుమతి కొరకు ప్రస్తుతం ఉన్న ఒక లారీ ట్రిప్పు బదులు మరో లారీ ఏర్పాటు చేయాలని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అదనంగా లారీ ఏర్పాటు చేయాలని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ను చరవాణిలో కలెక్టర్ ఆదేశించారు.

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**కాత్రియాల జడ్.పి.హెచ్.ఎస్ వేసవి శిక్షణ శిబిరాన్ని, దమ్మన్నపేట లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్**

**ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆకస్మిక సందర్శన**





ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల స్థితిగతులను పరిశీలించిన కలెక్టర్

వర్ధన్నపేట మండలంలోని వర్ధన్నపేట, ఉప్పరపల్లి, రామవరం గ్రామాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థితిగతులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా నిరుపేదలకు అందేలా జరగాలని అధికారులకు ఆదేశించారు.మంచినీటి సరఫరా పరిశీలన రామవరం గ్రామంలో కలెక్టర్ నేరుగా గృహిణి తో మంచినీటి సరఫరా సక్రమంగా అవుతుందా అని అడుగగా, చివరి ఇంటి వరకు ప్రతిరోజు మంచినీరు అందుతుందని వారు తెలుపగా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆకస్మిక సందర్శన. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి హాజరు రిజిస్టర్ పరిశీలించారు. గైర్హాజరైన వైద్యులపై తాకీదులు జారీ చేయాలని సూపరింటెండెంట్ రామ్మూర్తిని ఆదేశించారు. వైద్యులు సిబ్బంది సకాలంలో ఆసుపత్రికి హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డబ్ల్యూ ఎస్ డి ఈ శ్రీనివాస్, తహసిల్దార్ విజయసాగర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

**జిల్లాలో ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

నడికుడ, మే 0 6, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద టార్పాలిన్ కవర్లను సరిపోను అందుబాటులో ఉంచామని, వర్ష సూచన ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. మంగళవారం హనుమకొండ జిల్లా నడికూడ మండలం చౌటపర్తి లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు చేపట్టిన ధాన్యం కొనుగోలు, చేసిన ఏర్పాట్లను కలెక్టర్ అధికారులు నిర్వాహకులను అడిగి తెలుసు కున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులు, నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం మీడియాతో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో 150 ఐకెపి, పిఎసిఎస్ ల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు దాదాపుగా 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. చౌటపర్తిలోని ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా



ఇప్పటివరకు ఎనిమిది వందల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారని, ఇంకా 600 క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో దాదాపుగా 50 శాతం పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిందన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలోనే డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు సన్నధాన్యం విక్రయించిన రైతుల వివరాలను నమోదు చేశామని, వారికి త్వరలోనే ప్రభుత్వం నుంచి బోనస్ డబ్బులు కూడా అందుతాయన్నారు. వర్షం, వాతావరణ పరిస్థితులను గురించి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సరిపోను టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఏమైనా తడిసిన ధాన్యం ఉన్నట్లయితే తొందరగా మిల్లులకు తరలించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బాగా నాని ఉన్న దాన్యం సమస్య ఎక్కడ రాలేదన్నారు. వర్షానికి ధాన్యం తడవకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు. రెండు మూడు రోజులపాటు వర్ష సూచన ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండి వర్షానికి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట హనుమకొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ నాగరాజు, సంబంధిత శాఖ అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.



## వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయండి

**సిడిఎంఏ డా.టి. కే శ్రీదేవి**

**రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కమిషనర్లు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**

**నగరం నుండి హాజరైన కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

వరంగల్ టౌన్, మే 0 6 మేజర్ న్యూస్ సూర్య: వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ను పక్కా గా అమలు చేయాలని సి డి ఏం ఏ డా.టి. కే శ్రీదేవి అన్నారు. రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కమిషనర్ లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమర్థవంతం గా చేపట్టుటకు మార్గనిర్దేశనం చేశారు. బల్దియా తరపున నగరం నుండి కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు. ఈ సందర్భం గా సి డి ఏం ఏ మాట్లాడుతూ రాబోవు వంద రోజులలో చేపట్టాల్సిన కార్యక్రమాలను పక్కా గా అమలు చేయడానికి కార్యాచరణ ప్రణాళిక ను తయారు చేసి ఆచరణలో పెట్టి జరిగిన పురోగతిని రిపోర్ట్ రూపం లో అందజేయాలని ఆదేశించారు.మున్సిపల్ పరిధి లోని వివిధ విభాగాలైన రెవెన్యూ విభాగం యొక్క పన్ను వసూళ్ల ప్రక్రియను, మెప్మా విభాగం యొక్క స్ట్రీట్ వెండర్ సర్టిఫికేషన్ ప్రక్రియ, శానిటేషన్ విభాగం యొక్క రోజు వారి మురుగు నీరు, కాల్వల నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ , స్వచ్ఛ పథకాల నిర్వహణ తో పాటు వార్డు ఆఫీసర్ల యొక్క విధులను వారికి కేటాయించి వారి వార్డుల్లో నిర్వహిస్తున్న ప్రక్రియను అన్ని అంశాలను మానిటరింగ్ చేసి 100 రోజులలో వాటి పురోగతిని చూపించాలని సి డి ఏం ఏ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డి ఈ రంగారావు, తదితరులు పాల్గొన్నారు.





## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రురు మే 6 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమీపంలో తొర్రురు పురపాలక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝూన్సీ రెడ్డి ప్రారంభించారు. మంగళవారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో నిరాశ్రయులు, వృద్ధులు, రోడ్డుపై నివసించే వారికి తాగునీరు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో న్యాయసంకల్పంతో ఈ చలి వేంద్రం ఏర్పాటు చేయబడిందన్నారు. అన్ని దానాల కన్నా జలదానం మిన్న అని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి శ్రామికులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సుభిక్షంగా ఉండాలంటే స్థానిక సంస్థల భాగస్వామ్యంతో అందరికీ రక్షణ కలిగించేందుకు ఈ చర్యలు చేపడుతున్నాం అని తెలిపారు. సమాజంలో యువకులు సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టి, నవ సమాజ నిర్మాణానికి, పునాదులు కావాలని ఆమె పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే ఇది కేవలం ప్రభుత్వం ఒంటరిగా చేయగలిగేది కాదని. మన సమాజంలోని ప్రతి వ్యక్తి సామాజిక బాధ్యతగా, సమిష్టిగా పనిచేయడంతోనే, రాష్ట్రమైన దేశమైన అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మాజీ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు సోమ రాజశేఖర్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గంజి విజయ్ పాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూరు బస్టాండ్ లో పనిచేయని

# ఫ్యాన్లు పట్టించుకోని డిఎం

### ఆర్టీసీ బస్టాండ్ లో ఆగిపోయిన ఫ్యాన్లు

### ప్రయాణికుల సంక్షేమం పగటి కలేనా

తొర్రూర్ మే 6 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం, ఏర్పాటుచేసిన ఫ్యాన్లు ఖరాబై, చాలా రోజులు గడుస్తున్న డిఎం మాత్రం చూసి చూడనట్టు వ్యవహరించడం చర్చనీ అంశంగా మారింది. ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి పెద్ద పీట వేస్తున్నామని, సామాన్య ప్రజల యొక్క సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా చెప్పుకొస్తుంటే, తొర్రూర్ డిఎం మాత్రం, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేయడం, విశేషం. వేసవికాలం మూలంగా భానుడి ప్రభావం తీవ్రంగా ఉండడంతో ప్రయాణికులంతా బస్ స్టేషన్ లోనే బస్సుల కోసం పడిగాపులు కాస్తున్నారు.







ఇలాంటి సమయంలో బస్టాండ్లో తిరగని ఫ్యాన్లు ఉండడం మూలంగా, ఉబ్బరింపుకు తట్టుకోలేక ప్రయాణికులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. చిన్నపిల్లలయితే, ఉబరింపుకు తట్టుకోలేక తల్లడిల్లి పోతున్నారని ప్రయాణికులు చెప్పుకొస్తున్నారు. ఆర్టీసీ సిబ్బందికి మాత్రం వారు కూర్చుండే గదులలో మాత్రమే ఫ్యాన్లు తిరుగుతున్నాయని, ప్రయాణికుల ప్రాంగణంలో ఉన్న ఫ్యాన్లు మాత్రం తిరగకపోవడం ఏంటని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస సౌకర్యాలు కూడా ప్రయాణికులకు కల్పించని డీఎం తీరు చూస్తుంటే' కంచ చేను మేస్తే కాపు ఎవరు అన్న చందంగా ఉన్నదని స్థానికులు చెప్పుకొస్తున్నారు. ఇదేమిటని ఎవరైనా డిఎం ని ప్రశ్నిస్తే, వారిపై , తన ఇష్టానుసారమైన మాటలను మాట్లాడుతుందని, విశ్వసనీయ సమాచారం. కావున ఆర్టీసీ ఆర్ఎం దీనిపై స్పందించి, డిఎం నిర్లక్ష్య ధోరణి పై చర్యలు తీసుకొని, ప్రయాణికుల యొక్క సంక్షేమాన్ని, దృష్టిలో పెట్టుకొని, బస్టాండ్లో మౌలిక వసతులు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## రేషన్ షాపును ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

స్టేషన్ ఘనపూర్, మే06,మేజర్ న్యూస్(సూర్య):చౌక ధరల దుకాణాల ద్వారా వినియోగదారులకు సకాలంలో సరుకులను పారదర్శకంగా అందించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.మంగళవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని 4 వ రేషన్ షాపును అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రజలకు పారదర్శకంగా రేషన్ అందుతుందా? పంపిణీపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారా? లేదా? అనే విషయాన్ని క్షేత్రస్థాయిలో వివరాలు అడిగి తెలుసుకున్నారు.దుకాణంలో నిర్వహించే స్టాక్ నిల్వలను పరిశీలించి, స్టాక్ తెలిపే బోర్డులు, బయోమెట్రిక్ ఈ-పాస్ యంత్రాలను, రిజిస్ట్రేషన్ ప్రకారం ఓపెనింగ్ బ్యాలెన్స్, క్లోజింగ్ బ్యాలెన్స్ ఉన్నాయా? లేదా? అని ఆరా తీశారు. ఇదే రోజు ఎంత మంది లబ్ధిదారులు వచ్చారని వివరాలను అక్కడి అధికారులను, డీలర్లను అడిగి తెలుసుకున్నారు. బియ్యం నాణ్యతను పర్యవేక్షించి, రేషన్ అమలు తీరును పరిశీలించారు. లబ్ధిదారులకు సకాలంలో రేషన్ బియ్యాన్ని అందించా



లన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ డైస్ వెంకన్న,ఆర్ ఐ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కని వీని ఎరుగని రీతిలో కులగణన ఎస్సీ వర్గీకరణ




### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి

### స్వేచ్ఛ సమానత్వం అందరికి సమానమే ప్రతిజ్ఞ చేసిన మండల నాయకులు

### రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరం కృషి చేస్తాం

### మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి పెద్ద సోమన్న

నెల్లికుదురు మే 6 మేజర్ న్యూస్(సూర్య) : దేశంలో ఎక్కడా లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా కులగణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదల్ల యాదవ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రాజుల కొత్త పెల్లి, సీతారాంపురం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ అధ్యక్షతన జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టి గ్రామ సెంటర్లలో మనుషులందరికీ స్వేచ్ఛ సమానత్వం సమానం అంటూ రాజ్యాంగాన్ని కాపాడడం మనందరి బాధ్యత అని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి, తో కలిసి యాదవ రెడ్డి మాట్లాడుతూ గాంధీ నడిచిన మార్గంలో శాంతి అహింస ప్రమాణాలుగా భావించి వ్యవహరించాలని అన్నారు. రాజ్యాంగ విలువలు కాపాడుతూ స్వేచ్ఛ సమానత్వ విలువలను ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ సామాజిక న్యాయం పాటించాలని అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చిన మార్పును చెరపలేరని




అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, నాయిని సత్యపాల్ రెడ్డి,గుట్టయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి సోమన్న, కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు వలబోజు వెంకటేశ్వర్లు, ఆకుతోట సంతోష్, గోవర్ధన్, నవీన్ రెడ్డి రాజుల కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు డేగల వెంకన్న, తూల్లప్రణయ్, సీతారాంపురం గ్రామ యూత్ అధ్యక్షులు వేల్పుల మహేష్, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# ముందస్తు సానిటేషన్ చర్యలు చేపట్టండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### రఘునాథ కాలనీ లో గాలి వాన బీభత్సానికి

### విరిగిన కరెంట్ పోల్స్ చెట్టు పరిశీలన



వరంగల్ టౌన్ ,మే 0 6, మేజర్ న్యూస్ సూర్య: రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు సానిటేషన్ చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లో మంగళ వారం మేయర్ క్షేత్ర స్థాయి లో పర్యటించి సోమవారం కురిసిన అకాల వర్ష బీభత్సానికి రఘునాథ కాలనీ లో విరిగిన 3 కరెంట్ స్తంభాలను చెట్టును పరిశీలించారు. డి ఆర్ ఎఫ్ సిబ్బంది చే తొలగించబడుతున్న స్థంభాలు చెట్టును మేయర్ పరిశీలించి సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. అనంతరం డివిజన్ లో వెంకటేశ్వర స్వామి ఆలయ పక్క గల్లి పోతన రోడ్డు బీట్ బజార్ నవీన్ టాకీస్ గల్లి ప్రాంతాల్లో శానిటేషన్ తీరును పరిశీలించిన మేయర్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న తరుణం లో ముందస్తు శానిటేషన్ చర్యల్లో భాగం గా శానిటేషన్ ను పక్కా గా నిర్వహించాలని డ్రైనేజీలను శుభ్రంగా ఉంచాలని వరద ముంపుకు గురి కాకుండా లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి నాలల డీసిల్టేషన్ ప్రారంభించుటకు ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ టెండర్ పిలిచి వెంటనే పనులను ప్రారంభించాలని తెలిపారు. డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకునేలా చూస్తూ చెత్తను రోడ్ ల మీద డ్రైన్ లలో వేయకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్య విభాగానికి సంబంధించి వార్డు లలో చేపట్టబోయే




సానిటేషన్ ప్లాన్ ను ముందుగా తయారు చేసుకొని అమలు చేయాలని, 100 శాతం గార్బేజ్ చెత్త సేకరణ జరగాలని తెలిపారు. పోతన రోడ్ లో స్క్రాప్ దుకాణ దారులకు అను మతులు ఉన్నాయో లేవో పరిశీలించి లేని వారికి నోటీసులు ఇచ్చి పెనాల్టీ విధించాలని అధికారులను ఆదేశించారు. వెంకటేశ్వర స్వామి ఆలయ పక్క సందులో ప్రమాదకరంగా ఉన్న ఎలక్ట్రికల్ వైర్లను గమనించిన మేయర్ వెంటనే వాటిని సరి చేయాలని ఎన్ పి డి సి ఎల్ అధికారులకు సూచించారు. పారిశుధ్య సిబ్బందికి డివిజన్ లో అనువుగా ఉన్న ఏదైనా ఒక ప్రాంతాన్ని ఎంపిక చేసి అన్నపూర్ణ భోజనం ఏర్పాట్లు చేసి సమయపాలన పాటించేలా చూడాలని మేయర్ సి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ ,ఎన్ పి డి సి ఎల్ ఏఈ రవీందర్ లైన్ మెన్ సాంబయ్య వర్క్ ఇన్స్పెక్టర్ కంటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను అనర్హులకు ఎలా ఇస్తారు

### ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో గంధరగోళం

### అధికారులకు తెలియకుండానే జాబితాలు సిద్ధం

### రాజుల కొత్తపల్లిలో బయట పడ్డ విబేధాలతో పరస్పర ధూషనలు

నెల్లికుదురుమే 6 మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లుప్రతి నిరుపేదలకు అందుతాయనిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్న గ్రామాల్లో మాత్రం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో గంధరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని గ్రామాలలో కనీసం ఉండటానికి గూడు లేని నిరుపేద అర్హులను వదిలేసి అన్నీ వున్న అనర్హులను ఎంపిక చేస్తున్నారని, మరికొన్ని గ్రామాలలో కొంతమంది పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుమ్మక్కయి తమకు నచ్చిన వారి పేర్లతో జాబితాలు తయారు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా మంగళవారం మండలంలోని రాజులకొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ, ఇందిరమ్మ కమిటీల మధ్య వున్న అంతర్గత విబేధాలు బహటంగా వెలుగుచూశాయి. ఉదయం గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమ అనంతరం ముఖ్య నేతలంతా





వెళ్ళిపోగ ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. నాయకులు, కార్యకర్తలు బహిరంగంగానే పరస్పర దుషణలకు దిగారు. అధికారుల ప్రమేయం లేకుండానే, కనీసం వారికి తెలుపకుండానే కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుమ్మక్కయి వారికి నచ్చిన వారి పేర్లతో జాబితాలు సిద్ధం చేసి అధికారులకు పంపిస్తున్నారని గ్రామ పార్టీ అధ్యక్షులు డేగల వెంకన్న ఆరోపించారు. దీంతో నాయకుల మధ్య విబేధాలు బయటపడుతున్నాయి.తిరిగి గ్రామ సభ ఏర్పాటు చేసి సంబంధిత అధికారుల సమక్షంలో అసలైన లబ్దిదారులను ఎంపిక చేయాలని గ్రామ పార్టీ అధ్యక్షులు డేగల వెంకన్నతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టుబాట్టారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాత్రం నిజమైన లబ్దిదారులనే ఎంపిక చేశామని చెపుతున్నారు. మండల వ్యాప్తంగా కొన్ని గ్రామాలలో ఇలాంటి పరిస్థితులే నెలకొని వున్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ కమిటీలు, ఇందిరమ్మ కమిటీలు కలిసి సామాన్యయంతో లబ్దిదారుల జాబితాలను ఎంపిక చేయాలనీ, అప్పుడే గ్రామాల్లో పార్టీ మనుగడ సాధ్యమవుతుందని, లేని యెడల రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు చర్చించుకుంటున్నారు.



# మలిన జల శుద్ధి కేంద్రాల అభివృద్ధి ప్రోత్సాహక నిధులు

### కేంద్ర గృహ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ సెక్రటరీ థిల్లాన్

### జల్ హీ అమృత్' కార్యక్రమం పై డిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్

వరంగల్ టౌన్ ,మే 0 6 మేజర్ న్యూస్ సూర్య: మలిన జల శుద్ధి కేంద్రాల అభివృద్ధి ప్రోత్సాహక నిధులు అందజేయనున్నట్లు కేంద్ర గృహ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ సెక్రటరీ థిల్లాన్ అన్నారు. మంగళవారం డిల్లీ నుండి అమృత్ 2.0 లో ఎంపికైన నగరాల కమిషనర్ లు ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఇందులో హైదరాబాద్ నుండి సి డి ఏం ఏ డా.టి. కే శ్రీదేవి ఆస్కి ప్రతి నిధి డా. శ్రీనివాస చారి నగరం నుండి కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు. ఈ సందర్భం గా సెక్రటరీ మాట్లాడుతూ అమృత్ 2.0 లో భాగంగా చేపట్టిన జల్ హీ అమృత్ కార్యక్రమం కింద కేంద్ర గృహ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆస్కి తో కలిసి నగరం లో మలిన జల శుద్ధి కేంద్రాల అభివృద్ధి ప్రోత్సాహక నిధులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. నగరాల స్థాయినీ బట్టి స్టార్ రేటింగ్ ఇవ్వడం జరుగుతుందని, నగరానికి 3 స్టార్ రేటింగ్ దక్కినందున మలిన జల శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు.రూ. 2.1 కోట్లు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు సి డి ఏం ఏ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి అందజేయాలని ఈ ఫండ్ ద్వారారాష్ట్ర స్థాయిలో డబ్ల్యూ ఆర్ ఆర్ సి లను ఏర్పాటు చేయడం, వినియోగించిన నీరు మరియు బయోసాలిడ్స్ యొక్క సర్క్యులర్ మేనేజ్మెంట్ను ప్రోత్సహించడంతో పాటు, ప్రోత్సాహక నిధుల వినియోగం కోసం వచ్చిన ప్రతిపాదనలను సమీక్షించడం, యు డబ్ల్యూ టి పిల పనితీరును పర్యవేక్షించడం వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని సెక్రటరీ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్ ,ఈ ఈ లు రవి కుమార్ ,సంతోష్ బాబు, స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్, ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ గా పదోన్నతి పొందిన నర్సంపేట సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజ్

### శుభాకాంక్షలు తెలిపిన నర్సంపేట పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకులు



నర్సంపేట టౌన్, మే 0 6 ,మేజర్ న్యూస్ సూర్య: నర్సంపేట పట్టణంలో గత కొన్ని సంవత్సరాలు నుండి మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్ గా సేవలందిస్తున్న నాగరాజ్ మున్సిపల్ కమిషనర్ గా పదోన్నతి పొందడం పట్ల హర్షం వ్యక్తం మంగళవారం నర్సంపేట పట్టణ బీజేపీ పార్టీ బృందం నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నర్సంపేట పట్టణ బీజేపీ అధ్యక్షులు గూడూరు సందీప్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న), జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, సీనియర్ నాయకులు దుగ్యాల సమ్మయ్య, మల్యాల సాంబమూర్తి, కుంభం కోమల్ రెడ్డి, పోనుగోటి రవీంద్ర చారి, నూనె రంజిత్,బుసాని సుదర్శన్,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్,వరంగంటి రాజ్ కుమార్, కాసుల నాగేంద్రబాబు, కార్యదర్శి సామల ప్రవీణ్ కుమార్, చేను నరేష్,వేల్పుల విక్రం బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షుడు కొంకిసా విగ్నేష్ గౌడ్, శ్రీనివాస్, బీజేవైఎం కార్యదర్శి చిలువేరు అన్వేష్, చొప్పరి రాజేష్, బట్టు మదన్, తండా శ్రీనాథ్, దుంకోజు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం దేశానికే దిక్సూచి



నడి కూడ మే 6 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం తీసుకువచ్చిందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా హనుమకొండ జిల్లాలోని నడికూడ మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేయగా మంగళవారం మండలంలోని ముస్త్యాల పల్లి మరియు సర్వాపూర్ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు భూభారతి మండల స్పెషల్ ఆఫీసర్ మంగీలాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూ భారతి రెవెన్యూ సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మంగళవారం రెవెన్యూ సదస్సులో ముస్త్యాల పల్లి.80 దరఖాస్తులు రాగా సర్వాపూర్ 24 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.భూ భారతి చట్టం అనేది మేధావులు, రైతు సంఘాలు,

**భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టం**

**రెవెన్యూ సదస్సులో పాల్గొన్న**

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఎమ్మెల్యే రేవూరి**

అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చామన్నారు.అన్నిరకాల భూసమస్యలు పరిష్కరించడమే కాకుండా వారికి భూధార్ కార్డును కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.కొత్త చట్టం ప్రకారం కింది స్థాయి అధికారుల వద్ద తప్పు జరిగితే పైస్థాయి అధికారులు న్యాయం చేసే అవకాశం ఉందన్నారు. అలాగే ధరణిలో లేని అనేక వెసలుబాట్లు భూభారతిలో ఉన్నాయన్నారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డీఓ, ఆర్డీఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా అనేకమంది పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారని వేల ఎకరాల భూములు గల్లంతయ్యాయని తెలిపారు.భూ సమస్యలు లేని నియోజకవర్గం గా తీర్చిదిద్దుతానని,గ్రామంలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి గ్రామ రెవెన్యూ పరిధిలో త్వరలోనే ఫ్లెక్సీ ల రూపంలో ఏర్పాటు చేస్తామన్నారు.భూ సమస్యల పరిష్కారానికి ఇంత పకడ్బందీగా సరళమైన పద్ధతిలో నిర్వహించడం చారిత్రాత్మకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల రెవెన్యూ డివిజన్ అధికారి డాక్టర్ కే నారాయణ .తహసీల్దార్ నాగరాజు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి విమల పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి. వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు పలు శాఖల అధికారులు భూభారతి రెవెన్యూ సభల టీం సభ్యులు గ్రామాల భూ సమస్యల రైతులు పలు రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ భద్రకాళి అమ్మవారికి బలి ఉత్సవం



హనుమకొండ, మే 06, మేజర్ న్యూస్ సూర్య: శ్రీ భద్రకాళి దేవస్థానం లో శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాల లో భాగంగా మంగ ళవారం శ్రీ భద్రకాళి అమ్మ వారికి బలి ఉత్సవం నిర్వహించారు. కళ్యాణ బ్రహ్మోత్సవాలు మంగళవారం నాటికి ఏడవ రోజుకు చేరుకున్నాయి. అమ్మ వారికి ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం నిర్వహించి చతుస్థానార్చన తరువాత బలి ఉత్సవం నిర్వహించారు. 500 మంది నారీమణు లచే అమ్మ వారికి కుంకుమార్చన ప్రత్యేక పూజలు చేశారు. హనుమకొండ నాయి బ్రహ్మణ సంఘం వారి అహ్వానం మేరకు అనేక మంది నాయి బ్రహ్మణులు ఆలయానికి విచ్చేసి అమ్మ వారి సేవలో పాల్గొన్నారు. వరంగల్ పశ్చిమ ఎ మ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాద వితరణ, చల్లని త్రాగు నీరు, అమ్మ వారి దర్శనం తదితర ఏర్పాట్లను ఆలయ ఈఓ శేషు భారతి పర్యవేక్షించారు.



# భూ సమస్యలు పరిష్కరించుటకే రెవెన్యూ సదస్సులు

**సదస్సులతో భూసమస్యల పైన అవగాహన**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

స్టేషన్ ఘనపూర్, మే06,మేజర్ న్యూస్(సూర్య): భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. భూభారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పైలెట్ ప్రాజెక్టుగా స్టేషన్ ఘనపూర్ మండలం ఎంపికైన విషయం విధితమే.ఈ సందర్భంగా మంగళవారం స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవాపూర్, థానేదార్ పల్లి గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సుల నిర్వహణ తీరును అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖా



స్తులు సమర్పించాలన్నారు. గతంలో ప్రజలు తహసీల్దార్,ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకే వచ్చి ప్రజల సమస్యలను స్వీకరిస్తున్నారని తెలిపారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ అధికారులకు క్షేత్ర స్థాయిలో ఎవరెవరికి ఎలాంటి భూ సమస్య లు ఉన్నాయో అవగాహన వస్తుందన్నారు.అధికారులు దరఖాస్తులను పరిశీలించి, వేరిఫికేషన్ ద్వారా అర్హతను నిర్ధారించిన తర్వాత వారికి సంబంధిత ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు. ఈ రెవెన్యూ



సదస్సుల్లో దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా స్వీకరించబడతాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అధికారులు గ్రామంలోనే అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అందరూ దరఖాస్తు ఫారమ్ను సమర్పించాలన్నారు. ఫారమ్ నింపడంలో ఎలాంటి సందేహాలు ఉంటే,సహాయం కోసం ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు.రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే అన్ని మండలాల్లో భూ భారతి చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు.ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారు భూ సంబంధిత సమస్యలు ఉన్నవారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అం దించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని,హనుమాన్ నాయక్,ఆర్డీఓ డీఎస్ వెంకన్న,తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఆర్ ఐ శ్రీకాంత్, సతీష్,మార్కెట్ డైరెక్టర్ మాచర్ల కుమార స్వామి,డిటీలు శంకర్,సంధ్యారాణి,అనిల్, సీనియర్ అసిస్టెం ట్ సత్యనారాయణ, పంచాయతి కార్యదర్శి సత్యనారాయణ, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

## సిబిల్ స్కోర్ పేరుతో కొర్రీలు పెట్టొద్దు

**తెలంగాణ మాల పోరాట సమితి వ్యవస్థాపకులు - తుప్పరి రంజిత్**



గీసుగొండ మే 06 మేజర్ న్యూస్ (సూర్య) కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువి కాసానికి సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేసి అర్హులైన నిరుద్యోగ యువతకు సబ్సిడీ రుణాలు అందజేయాలని తెలంగాణ మాల పోరాట సమితి వ్యవస్థాపకులు తుప్పరి రంజిత్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ నిరుద్యోగులకు సబ్సిడీ రుణాలు పొందడానికి అర్హత పొందాలంటే సిబిల్ స్కోర్ తప్పని సరి పెట్టడంతో నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు.ఉపాధి కోసం ఎన్నో ఆశలు పెట్టుకుని రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం లబ్ధిదారులను తగ్గించేందుకు కొర్రీలు పెట్టడం సరైంది కాదన్నారు.దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు ఎలాంటి నిబంధన లేకుండా సబ్సిడీ రుణాలు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జేడీఏ



గీసుగొండ మే 06 మేజర్ న్యూస్ (సూర్య) పిఏసిఎస్ మొగిలిచర్ల గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ను వరంగల్ జేడీఏ అనురాధ పరిశీలించారు.ఈ సందర్భంగా సెంటర్ ఇన్చార్జిలకు, రైతులకు తగు సలహాలు,సూచనలు చేశారు.స్థలాభావం వల్ల పీఏసీ సెంటర్ ను సొసైటీ ప్రాంగణం నుండి రైతు వేదికకు మార్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మొగిలిచర్ల ప్రెసిడెంట్ దొంగల రమేష్,నోడల్ ఆఫీసర్ కళ్యాణి,ఏఈఓ సంపత్,సీఈఓ కుమారస్వామి,ఎస్ ఏ సమ్మయ్య,డైరెక్టర్లు లెంకలపెల్లి స్వామి, పోషాల కిషన్,వనపర్తి కట్ట స్వామి,పలువురు రైతులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందొద్దు...అండగా ఉంటాం

**అగ్ని ప్రమాదంలో కాలి బూడిదైన**

**మొక్కజొన్న కంకులను పరిశీలించిన ఎమ్మెల్యే**

**మొగిలిచర్లలో బాధిత రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే రేవూరి**

గీసుగొండ మే 06 మేజర్ న్యూస్ (సూర్య): అగ్ని ప్రమాదానికి గురై నష్టపోయిన మొక్కజొన్న రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని,రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.మొగిలిచర్ల శివారులో ఆదివారం భారీ అగ్నిప్రమాదం జరిగి మొక్కజొన్నచేలు,రోడ్డుపై ఆరబోసిన మొక్కజొన్నలు,పొట్టుతో ఉన్న మొక్కజొన్న





కంకులు అగ్ని ప్రమాదంలో కాలిపోయాయి.మంగళవారం నష్టపోయిన రైతులను, భారీ అగ్ని ప్రమాదానికి కాలిపోయిన మొక్కజొన్న పంటలను,రోడ్డుపై ఆరబోసిన మొక్కజొన్న కల్లాలను రైతులు, అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.అగ్ని ప్రమాదానికి గల కారణాలను రైతుల నుండి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.నష్టపోయిన రైతుల పూర్తి వివరాలు ప్రభుత్వానికి అందజేయాలని అధికారులను ఆదేశించారు.పంట నష్ట పోయిన రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు.నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, ప్రభుత్వం నుండి అందాల్సిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని అన్నారు.

# సిబిల్ స్కోర్ విధానాన్ని రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వం రుణాలు ఇవ్వాలి

**ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి కుమార్**

వర్ధన్నపేట మే 6, మేజర్ న్యూస్ సూర్య:రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సంకల్పంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ యువ వికాస పథకం సిబిల్ స్కోర్ ఆధారంగా అమలు చేయడం సరికాదని పేద కుటుంబాలు రాజీవ్ యువ వికాస పథకం అందని ద్రాక్షగా మారుతుందని సిబిల్ స్కోర్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దుచేసి బ్యాంకు లింకేజీ లేకుండా లబ్ధిదారులకు రుణాలు అందించాలని రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే బ్యాంకు బాధితులుగా మారిన బడుగు బలహీన వర్గాల కుటుంబాలు ఈఎంఐ లో ద్వారా ఏంటి అవసరాల నిమిత్తం తదితర పరికరాలు తీసుకొని చెల్లింపుల సమయంలో కొంత సమయం వెనక ముందు అయినప్పటికీ దానిని సంబంధిత ఫైనాన్స్ కంపెనీలు సిబిల్ స్కోర్ లో నమోదు చేయడం జరిగిందని తద్వారా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా ఆదుకొని జీవనోపాధి కలిగించే రాజీవ్ యువ కిరణం పథకానికి సిబిల్ స్కోర్ అనేది ప్రామాణికంగా తీసుకొని సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామనడం సమంజసం కాదని ఆయన అన్నారు. సిబిల్ స్కోర్ ను రాజీవ యువ వికాస పథకానికి అర్హతగా మారిస్తే దాదాపు 40 శాతం మంది పేద బడుగు బలహీన వర్గాల ప్రజల రఖాస్తులు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందన్నారు.



రాష్ట్రవ్యాప్తంగా రాజీవ యువ వికాస పథకానికి16.25 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారనీ ఇంత పెద్ద సంఖ్యలో దరఖాస్తు దారులు రాజీవ్ యువ వికాసానికి దూరమాయే అవకాశం ఉందన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఇలాంటి అడ్డంకులు ప్రామాణికంగా పెట్టి పథకాల అమలు చేయడం సరికాదని దుయ్యబట్టారు. రాజు యువ వికాసం పథకం క్రింద నిధులు నేరుగా లబ్దిదారుని ఖాతాలో జమ చేయబడతాయి కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాష్ట్ర బ్యాంకు అధికారులతో చర్చించి సిబిల్ స్కోర్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎగిసి పడ్డ కెరటంలా తెలంగాణ ఉద్యమకారులను ఉద్యమిస్తాం

**మండల తెలంగాణ ఉద్యమకారుల బాడీ ఏర్పాటు**

**మండల అధ్యక్షునిగా బానోత్ లాలు**



నర్సింహులపేట మే 06 సూర్య మేజర్ న్యూస్. ఎగిసిపడ్డ కెరటంలా తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమిస్తాం. మండల తెలంగాణ ఉద్యమకారుల బాడీ ఏర్పాటు. మండల అధ్యక్షునిగా బానోతు లాలు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ఆవరణంలో తెలంగాణ ఉద్యకారుల అందరూ కలిసి జిల్లా ఉద్యమకారుల అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల కమిటీని ఎన్నుకోవడం జరిగిందని వారు అన్నారు. ఏ పార్టీకి సంబంధం లేకుండా ఓన్లీ మండల ఉద్యమకారుల బాడీ అందరం కలిసి మనస్ఫూర్తిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వారు అన్నారు.ఉపాధ్యక్షులు సమ్మెట సమ్మెయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ఒర్సు సోమయ్య,ప్రధాన కార్యదర్శి చిర్ర ఉపేందర్, ప్రధాన కార్యదర్శి దూరు శ్రీపాల్,కార్యదర్శి జట్టి భిక్షం,కోశాధికారి మెరుగు గుట్టయ్య గౌడ్,కార్యవర్గ సభ్యులు కొమిరె ఉపేందర్,జంపాల లెనిన్,బానోత్ రమేష్,చవ్వా వెంకటేష్, నీలం అంబరీష్,కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బానోత్ శంకర్, బానోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం



### రైతులు అధైర్యపడొద్దు అండగా ఉంటాం

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

స్టేషన్ ఘనపూర్,మే 06,మేజర్ న్యూస్(సూర్య):తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని రైతులు అధైర్య పడవద్దని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.మంగళవారం స్టేషన్ ఘనపూర్ మండలం తానేదార్ పల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించి, సంబంధిత కొనుగోళ్ల రిజిస్టర్ లను తనిఖీ చేసి, కేంద్రంలో అకాల వర్షానికి ఏమైనా ధాన్యం తడిసిందా? లారీలు అందుబాటులో ఉన్నాయా? వంటి వివరాలను అడిగి తెలుసుకు న్నారు. సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోళ్లు పూర్తి కాగానే ధాన్యాన్ని కాంటా వేసి మిల్లులకు తరలించాలని, ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ వివరాలను నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. అకాల వర్షం, ఈదురు గాలుల కారణంగా ధాన్యం తడిసినచో రైతులు అధైర్యపడవద్దని, కొనుగోలు కేంద్రంలోకి తీసుకువచ్చిన ప్రతి ధాన్యం



గింజను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ డీఎస్ వెంకన్న, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### సఖీ కేంద్రం ఆధ్వర్యంలో

## అవగాహనా సదస్సు

కన్నాయిగూడెం, మే 06(మేజర్ న్యూస్ సూర్య )మంగళవారం రోజున ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు సఖీ కేంద్రం నుంచి అందుతున్న సేవల గురించి అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సఖీ సెంటర్ కౌన్సిలర్ కల్పనా,కేస్ వర్కర్ మౌనిక, పారామెడికల్ స్టాఫ్ రాధ, ఐటీ అసిస్టెంట్ కిరణ్ మాట్లాడుతూ సఖీ కేంద్రం అందించే 5సేవల గురించి ప్రజలకి వివరించారు. కౌన్సిలింగ్ సేవలు, న్యాయ సహాయం, పోలీస్ సహాయం, వైద్య సేవలు, తాత్కాలిక వసతి గురించి ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహనా కలిగి ఉండాలి మహిళల, బాలికల చట్టాలు గృహ హింస చట్టం, బాల్య వివాహాల చట్టం, పోక్సో చట్టం, సైబర్ క్రైమ్, వయోవృద్ధుల సంక్షేమం తదితర చట్టాల గురించి, సఖి కేంద్రంలో వచ్చిన బాధితుల వివరాలను గొప్యంగా ఉంచబడతాయని అత్యవసర సమయాల్లో 181,100,1098,1930,14567 హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించ సహాయం పొందాలన్నారు. ఈ కాలంలో జరుగుతున్న హింసలు, లింగ సమానత్వం, విద్య యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేయండం జరిగింది.



# ఆజంజాహి మిల్లు కార్మికులకు అండగా ఉంటాం

### పేద ప్రజలతరుపున పోరాడుతాం

### గంజాయి నిర్మూలనపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

### ఎన్.హెచ్.ఆర్.సి స్టేట్ ఛైర్మన్ - శ్రీనివాస్ రెడ్డి

గీసుగొండ మే 06 మేజర్ న్యూస్ (సూర్య): ప్రవేట్ విద్యాసంస్థల దోపిడిని అరికట్టి, గంజాయి నిర్మూలన కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎన్.హెచ్.ఆర్.సి స్టేట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ధర్మారం శివారులో ఉన్న కే – స్ట్రీట్ లో వరంగల్ జిల్లా చైర్మన్ గంగుల అశోక్ ఆద్వర్యంలో జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్.ఎచ్.ఆర్.సి)ఉమ్మడి జిల్లా ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ సందర్భంగా స్టేట్ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆజామ్ జహి మిల్లులో పనిచేసిన కార్మికులకు చెందాల్సిన భూమిని వారికే కేటాయించాలని,ఆ భూమి కోసం ఎంతటి పోరాటమైన చేస్తామన్నారు.వరంగల్ లో గంజాయి సరఫరా ఎక్కువ అవుతుందని,గంజాయి ద్వారా స్కూల్ పిల్లలు కూడా జీవితాలు నాశనం అవుతున్నాయని ,గంజాయి మత్తు పదార్థాలను నిషేధించాలని,




భూదందాలు,సెటిల్మెంట్ల పై పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.వరంగల్ జిల్లా చైర్మన్ గంగుల అశోక్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కార్పొరేట్ విద్య సంస్థలో కనీస సౌకర్యాలు లేక జిల్లా విద్యాశాఖ అధికారులకు లక్షల్లో లంచాలు పోసి ఎన్ఓసిలు, పర్మిషన్లు తెచ్చుకొని ప్రజల నుండి లక్షల్లో స్కూల్ ఫీజులు తీసుకుంటున్నారని అన్నారు.జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రులు పేద ప్రజల ఆరోగ్యాలతో చెలగాటలు ఆడుతున్నారని మండి పడ్డారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో హన్మకొండ జిల్లా చైర్మన్ దుబాసి నవీన్, గ్రేటర్ వరంగల్ చైర్మన్ సరళ దేవి, స్టేట్ జాయింట్ సెక్రటరీ బాలినే లక్ష్మి మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, సోషల్ మీడియా కన్వీనర్లు, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలి

### రౌడీ షీటర్ల పై నిఘా పెంచాలి

### గంజాయి,డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించాలి

### సైబర్ నేరాల మూలాలు కనిపెట్టాలి

### నగరంలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ - సన్ ప్రీత్ సింగ్

### గీసుగొండ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన వరంగల్ సీపీ



గీసుగొండ మే 06 మేజర్ న్యూస్ (సూర్య) : నేరాల నియంత్రణకు గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలీస్ అధికారులకు సూచించారు.మంగళవారం గీసుగొండ పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు,స్టేషన్ రికార్డులు,స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు.స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతున్నాయి,స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి,సెక్టార్వారిగా



ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు,వారి పరిధిలోని రౌడీ షీటర్లు,అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్వారిగా బ్లూకోలట్స్ సిబ్బంది పనితీరుతో పాటు,వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ షీటర్ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని,ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని సూచించారు.ట్రై సిటి పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అమలు చేయాలని సూచించారు.ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు.పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్,మామూనూర్ ఏసిపి తిరుపతి,సీఐ లు రమేష్,రాఘవేందర్, మహేందర్ తో పాటు స్టేషన్ ఎస్.ఐలు పాల్గోన్నారు.



## రైతులు యాజమాన్య పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడులు

### తొర్రూరు ఉద్యాన శాఖ అధికారి శాంతి ప్రియ దర్శిని

నర్సింహులపేట,మే06 సూర్య మేజర్ న్యూస్. రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు వస్తాయి, తొర్రూరు ఉద్యాన శాఖ అధికారిని శాంతి ప్రియదర్శిని.ఆయిల్ ఫామ్ తోటలలో యాజమాన్య పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని తొర్రూరు ఉద్యాన శాఖ అధికారిని శాంతి ప్రియ దర్శిని అన్నారు.మంగళవారం మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో ఆయిల్ ఫామ్ తోటలను సందర్శించారు.నీటి మరియు ఎరువులు యాజమాన్యంపై సూచనలు సలహాలు చేశారు.ఉద్యాన పంటలు మామిడి,జామ,నిమ్మ తోటలపై 40 శాతం సబ్సిడీ మరియు బంతి,చామంతి సాగు చేసే వారికి 50 శాతం సబ్సిడీ ఉందని అన్నారు. తీగజాతి కూరగాయలు పండాల్స్ పై 50 శాతం సబ్సిడీ ఉందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు పాపారావు,ఎలమంచిలి రావు,దామోదర్ రెడ్డి, గుండెపురి కొమరయ్య, బేతమల్ల శ్రీనివాస్, బూరుగుల వెంకన్న, బూర్గుల అశోక్, జాగటి అంజి, బేతమల్ల చిరంజీవి, పీరినాకి వెంకన్న, ఏర్పుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి పొంగులేటి ఏజెన్సీ మండలాల్లో పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

### అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### పర్యటన ప్రదేశాలను పరిశీలించిన

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్



వెంకటాపురం నూగూరు మీ ఆరు సూర్య మేజర్ న్యూస్: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాలోని వాజేడు, వెంకటాపూరం మండలాల్లో బుధవారం పర్యటించి పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమాలలో పాల్గొననున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.వాజేడు, వెంకటాపురం మండలాల్లో మంత్రి పర్యటన ప్రదేశాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం పరిశీలించారు. బుధవారం ఉదయం వాజేడు మండలం టేకులగూడెం, నాగారం, ఎజ్జర్లపల్లి, వెంకటాపురం మండలం వెంకటాపురం, పాత్రపురం గ్రామాలలో మంత్రి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ



కార్యక్రమాలలో పంచాయితి రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, ఎం పి ఓ లు, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.






# అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం



జఫర్ గడ్, మే 6 మేజర్ న్యూస్ సూర్య: స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ అభివృద్ధి జఫర్గడ్ మండలంలో చేసిన అభివృద్ధిపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ శ్రేణులు బహిరంగ చర్చకు సిద్ధమని మండల పార్టీ అధ్యక్షులు ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, డిసిసి కార్యదర్శి అన్న బోయిన బిక్షపతి, జిల్లా నాయకులు బానోతు రాజేష్ నాయక్ లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు మతిభ్రమించి గోబల్స్ ప్రచారం కోసమే కడియం శ్రీహరి పై విమర్శలు చేస్తున్నాడని ఆయన దేవ చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం 16 నెలల కాలంలోనే ఎనిమిది వందల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు విడుదల చేసి పనులకు మంజూరు పత్రాలు అందిస్తే ఎక్కడ కడియం శ్రీహరికి మంచి పేరు వస్తుందో అనే భయంతోనే గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. స్టేషన్ఘన్పూర్ అభివృద్ధిలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా అభివృద్ధి పనులు మంజూరు చేస్తున్నాడని వార్తలు తెలిపారు. ప్రజా పాలన అంటే ఎగురు దునుకుడు కాదని ప్రజలకు నిజాయితీతో సేవ చేయడమేనని వారు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన ఎనిమిది వందల కట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్ని గ్రామాలలో సిసి రోడ్లు, అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ క రాజీనామా చేసి నెల రోజులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి చేసిన ప్రయత్నాలు అవినీతిపరుడు అయినందుకే నిన్ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోలేదని వారు అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో నిజాయితీగా పనిచేస్తున్న కడియం శ్రీహరిని మరోసారి విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జారి రాజు, ఇల్లందుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి పోరెడ్డి సత్యనారాయణరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ కృష్ణమూర్తి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నర్సింగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా సురేష్, భూక్య రవి, బాదావత్ రవి, దుర్గా నాయక్, మంచాల అనిల్, ముక్తార్ అలీ, యూత్ నాయకులు సందీప్, కన్న సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా సహకార అధికారి



కాటారం, మే 06, మేజర్ సూర్య న్యూస్: మండలంలోని గారేపల్లి, ధన్వాడ, శంకరంపల్లి, రేగుల గూడెం గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా సహకార అధికారి వాల్య నాయక్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు నాణ్యత మైన ధాన్యాన్ని ప్యాడి సెంటర్ కు తీసుకురావాలని, ప్యాడి క్లీనర్ తో తప్పతాలు లేకుండా శుభ్రం చేయాలని సూచించారు. మ్యాచర్ వచ్చిన వెంటనే కాంత తూకం వేయించి రైస్ మిల్లర్లకు పంపాలని, ట్యాబ్ డాటా ఎంట్రీ రికార్డులు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. సెంటర్లో గన్ని బ్యాగ్స్, టార్పాలిన్ కవర్స్, అందుబాటులో ఉండేలా చూడాలని, ఎండలు ఎక్కువ ఉన్నందున పొద్దున్న సాయంత్రం పని చేయాలని సూచించారు. వారి వెంట మానిటరింగ్ అధికారి రిలీజ్ రెడ్డి, సీఈఒ ఎడ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లను సందర్శించిన పురావస్తు శాఖ సూపరింటెండెంట్ నిఖిల్ దాస్



గణపురం రూరల్ మే0 6 మేజర్ న్యూస్ సూర్య :కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళ ను మంగళవారం పురావస్తు శాఖ సూపరింటెండెంట్ నిఖిల్ దాస్ సందర్శించారు. త్వరలో ఆలయాన్ని అభివృద్ధి చేయనున్న తరుణంలో అధికారుల బృందం సందర్శించి ఆలయ పరిసరాలను పరిశీలించారు. గర్భాలయం ప్రదక్షిణ పదం, కాటేశ్వరాలయం నాట్యమండపాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన శిలా శాసనం శివ ద్వారపాలక విగ్రహాలను పరిశీలించి ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్కియాలజిస్ట్ అసిస్టెంట్ రోహిణి సీనియర్ కన్సర్వేటర్ మల్లేశం లుఉన్నారు.

## అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకొని వ్యక్తి మృతి

### ఎస్ఐ మాలోత్ సురేష్



విద్యాసాగర్ ఫైల్ ఫోటో

నర్సింహుల పేట మే 6 సూర్యా మేజర్ న్యూస్. అప్పుల బాధ తో ఆత్మహత్య చేసుకొ ని వ్యక్తి మృతి, ఎస్సు మాలోత్ సురేష్. మండల కేంద్రంలో చెందిన మీసేవ సెంటర్ నిర్వాకుడు గంద్రాతి విద్యాసాగర్( 29) సిరోలు మండలం సి కొత్తూరుకు చెందిన విద్యాసాగర్ నర్సింహు లపేట లో మీసేవ సెంటర్ నడిపిస్తున్నారు. మీసేవ సెంటర్ సరిగా నడకపోవడంతో అప్పులు ఎక్కువై సోమవారం రాత్రి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మృతుడి తల్లి శోభ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

## వడదెబ్బ పై అప్రమత్తంగా ఉండాలి

### డిఎంహెచ్ఓ గోపాలరావు



తాడ్వాయి మే06మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు సందర్శించి మాట్లాడుతూ గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకు పోవాలని పిలుపునిచ్చారు.రక్తపోటు మధుమేహం, క్యాన్సర్ లాంటి పరీక్షల ప్రాముఖ్యతను వివరించి నాలుగో విడత స్క్రీనింగ్ పరీక్షలకు ప్రజలు ముందుకు వచ్చేటట్లు చూడాలని,ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందున ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషకాహార ప్రాముఖ్యతను,సాధారణ ప్రసవాల లాభాలను,తల్లిపాల ప్రాముఖ్య తను, వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతలను ప్రజలకు వివరించి ప్రభుత్వ సేవలను వినియోగించుకునేటట్లు చేయటలో ఆశా కార్యకర్తల ప్రాముఖ్యత ఎంతో ఉందని జాతీయ టీబి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా,ప్రతి ఆశా కార్యకర్త తమ విధిగా, 10 తెమడ పరీక్షల చొప్పున చేయించాలని,టీబి వ్యాధిగ్రస్తులుగా నిర్ధారణ అయినవారికి, టీబి మందులను టీబి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చునని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఐ. వి ఫ్లూయిడ్స్ ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉండేటట్లు చూడాలని వైద్యాధికారికి సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో కొడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్,సూపర్వైజర్స్ పద్మ, బాలు నాయక్,ఆరోగ్య కార్యకర్త సీతారాం నాయక్, ల్యాబ్ టెక్నీషియన్ పండు, ఫార్మసిస్ట్ వెంకట్,ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన ఆస్పత్రి ఆవరణంలో ఉన్న టీ హబ్ పరీక్షల కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణను రికార్డులను పరిశీలించినారు. సమయపాలన పాటించాలని , లేనియెడల సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు ఉంటాయని సిబ్బందికి తెలియజేశారు.



## స్పోర్ట్స్ మెటీరియల్ అందజేత



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మే 6, మేజర్ న్యూస్ (సూర్య):స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు జిల్లాలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో సమ్మర్ క్యాప్స్ కు స్పోర్ట్స్ మెటీరియల్ పంపటం జరిగింది. అందులో మంగళ వారం జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో గారు అట్టి స్పోర్ట్స్ మెటీరియల్ ను ఇనుగుర్తి క్యాంపుకు వాలీబాల్, గార్ల క్యాంపుకు బాస్కెట్ బాల్ స్పోర్ట్స్ మెటీరియల్ క్యాంప్ ఇంచార్జ్ లకు అందజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా యువజన సర్వీసులు, క్రీడాదికారి జ్యోతి, క్యాంప్ ఇంచార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.

## మండల బిజెపి అధ్యక్షుడిగా కట్టొజు భాస్కరాచారి నియామకం,



పెద్దవంగర, మే 6, (సూర్య న్యూస్)భారతీయ జనతా పార్టీ పెద్దవంగర మండల అధ్యక్షుడిగా కట్టొజు భాస్కరచారిని నియమించి నట్లు జనగాం జిల్లా బిజెపి అధ్యక్షుడు సౌడ రమేష్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన మండల అధ్యక్షుడు కట్టొజు భాస్కర్ మాట్లాడుతూ నేను చేసిన సేవలకు గాను బిజెపి పార్టీలో నన్ను గుర్తించి మండల అధ్యక్షుడిగా నియమించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతాయుతంగా నడుచుకుంటూ బిజెపి పార్టీ బలోపేతమే లక్ష్యంగా అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని అన్నారు.

## మజ్జిగ పంపిణి చేసిన ఆర్యవైశ్యసంఘం



పాలకుర్తి మే 06 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలో రాజీవ్ చౌరస్తా నందు గల శివసాయి సెలక్షన్ వద్ద జనగామ జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు రాపాక ఉదయ్ ఆధ్వర్యంలో వేసవిని దృష్టిలో పెట్టుకొని మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.ఈ మజ్జిగ పంపిణి విజయవంతంగా 5వరోజు కు చేరడం జరిగింది.ఈ కార్యక్రమానికి దాతగా జనగామ వాస్తవ్యులు కర్నాటి శంతన్ దాత గా ఉన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గజ్జి సంతోష్ కుమార్,పాలకుర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నంగునూరి మహేష్,కోశాధికారి రాపాక అనిల్, గజ్జి చంద్రమౌళి,రాపాక పూజిత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాల బాలికల్లో సృజనాత్మకతను వెలికి తీయడమే సమ్మర్ క్యాంపు లక్ష్యం









తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్ హెచ్ఎం కోట కనకయ్య. కేసముద్రం విలేజ్ జడ్పీ హైస్కూల్ హెచ్ఎం చీకటి వెంకట్రాం నర్సయ్య

కేసముద్రం, మే 6 ,మేజర్ న్యూస్ (సూర్య): బాల బాలికల్లో సృజనాత్మకతను వెలికి తీయడమే సమ్మర్ క్యాంపు లక్ష్యం అని తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య, కేసముద్రం విలేజ్ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నరసయ్య అన్నారు.తాళ్లపూసపల్లి,కేసముద్రం విలేజ్ జడ్పీ హైస్కూల్లో వేరువేరుగా ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపు ను మంగళవారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య, చీకటి వెంకట్రాం నరసయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ..మే 6వ, తేదీ నుండి 20 వరకు (15 రోజులు), ఉదయం 8.00 గంటల నుండి 10:30 వరకు వేసవి శిక్షణా తరగతులు (సమ్మర్ క్యాంప్ ) నిర్వహించ నున్నట్లు తెలిపారు. సమ్మర్ క్యాంపులో 1 ఇండోర్ గేమ్స్ ,2 ఆటలు, పాటలు,3 స్పోకెన్ ఇంగ్లీష్, స్కిల్స్, 4 బేసిక్ మ్యాథమెటిక్స్ స్కిల్స్,5 సైన్స్ ఎక్స్పెరిమెంట్స్ ,6 డ్రాయింగ్ స్కిల్స్ అండ్ కాంపిటీషన్,7 క్రాఫ్ట్ (కుట్లు, అల్లికలు) 8 కమ్యూనికేషన్ స్కిల్స్,9 డాన్స్ ,10 వాలీబాల్ , షటిల్ గేమ్స్ తదితర కార్యక్రమాలతో పాటు ఇతర కొత్త కార్యక్రమాలు సైతం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో 1వ,తరగతి నుండి 10వ, తరగతి చదువుతున్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సంబందించిన విద్యార్థిని, విద్యార్థులు ( తమ తల్లిదండ్రుల అనుమతితో) సద్వినియోగం చేసు కోవాలని కోరారు.ఈ సమ్మర్ క్యాంపులో 1 ఆటలు ఆడడానికి ఆట వస్తువులు ఇవ్వబడునని, 2 ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కోసం డ్రాయింగ్ పేపర్లు, పెన్సిల్లు, కలర్స్ మొదలగునవి ఉచితంగా ఇవ్వబడునని, 3, ఇంగ్లీషు ,మ్యాస్, సైన్స్ స్కిల్స్ నేర్చుకోవడం కోసం ఒక నోటు పుస్తకం ఒక పెన్ను ఉచితంగా ఇవ్వబడునని,4 ఉచితంగా స్నాక్స్ ప్రతిరోజు ఇవ్వడం జరుగుతుందని,5 ఉచితంగా మినరల్ వాటర్ ఇవ్వడం జరుగుతుందని,6 టివీ (ఐ ఎఫ్ పి)ద్వారా నైతిక విలువలు నేర్పబడునని,సమ్మర్ క్యాంపులో 100 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించబడునని, ఇట్టి అమూల్యమైన అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలని, ప్రతి కార్యక్రమానికి తల్లిదండ్రులు సహకరించాలని వారు కోరారు.తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య తో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ నరేటి మల్లీశ్వరి, సీఆర్పీ నేరెళ్ల పద్మ, ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలు,50 మంది విద్యార్థులు పాల్గొనగా, కేసముద్రం విలేజ్ జడ్పీ హైస్కూల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నరసయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ ఎండి సలీమా, ఫిజికల్ డైరెక్టర్ కస్తూరి పద్మ తో పాటు పలువురు ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు,30 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

### అర్పనపల్లి గ్రామ ముస్లీం కుల సంఘం,మసీదు కమిటీలను నూతనంగా వేసినట్లు ప్రకటించడం సరికాదు...



కేసముద్రం,మే 6 ,మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామంలో సోమవారం కొంతమంది ముస్లిం వ్యక్తులు కలిసి గ్రామ ముస్లిం కుల సంఘం కమిటీ,మసీదు కమిటీలు నూతనంగా వేసినట్లు పత్రికలలో, సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం రావడాన్ని ఖండిస్తున్నట్లు ముస్లిం కుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు షేక్ ఖాదర్, మహ్మద్ నబిసాబ్,మసీద్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ అమీర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాస్తవంగా అర్పనపల్లి గ్రామంలో సోమవారం రోజున ముస్లిం కుల సంఘానికి ఎలాంటి ఎన్నికలు జరగలేదని, కమిటీలు నూతనంగా ప్రకటించలేదని తెలిపారు. అర్పనపల్లి గ్రామంలో ముస్లిం సంఘంలో 31 మంది సభ్యులు ఉండగా కేవలం 9 మంది సభ్యులు సొంతంగా కమిటీ వేసుకున్నట్లు ప్రకటించు కున్నారని,ఈ ప్రకటనలు కేవలం వారి వ్యక్తిగతం మాత్రమేనని, వారు ఇచ్చిన ప్రకటనకు అర్పనపల్లి ముస్లిం కుల సంఘానికి ఎలాంటి సంబంధం లేదని, అర్పనపల్లి కుల సంఘంలో ఎలాంటి ఎన్నికలు జరగలేదని, ప్రస్తుతం ఉన్న కమిటీలను ఎవరూ తొలగించలేదని, అర్పనపల్లి గ్రామ ముస్లిం కుల సంఘంలో సభ్యత్వం లేని కొంతమంది వ్యక్తులు సృష్టించిన నాటకం మాత్రమేనని,ఇట్టి తప్పుడు వార్తలు, తప్పుడు ప్రకటనలు చేసిన వారిని తాము ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముస్లిం కమిటీ కోశాధికారి మహ్మద్ సైదులు, గౌరవ సలహాదారులు మహ్మద్ మదార్, షేక్ యాకుబ్ షావలి, ఉపాధ్యక్షులు మహ్మద్ చిన్న సైదులు, మస్జిద్ ఎ యూసుఫియా కమిటీ అధ్యక్షులు మహ్మద్ అమీర్, గౌరవ సలహాదారులు మహ్మద్ హెల్పర్ యాకుబ్, షేక్ టివి జాని, సభ్యులు మహ్మద్ ఖాసిం, షేక్ అజిత్, షేక్ గౌస్ పాష, కేసముద్రం మండల షాదిఖాన నిర్మాణ కమిటీ అధ్యక్షులు షేక్ మహ్మద్ అలీ, ముస్లిం కుల సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ నయీం, కోశాధికారి షేక్ అక్బర్, కేసముద్రం విలేజ్ గ్రామ సదర్ మహ్మద్ అమీర్ పాష, ఉప్పరపల్లి గ్రామ సదర్ మహ్మద్ అమీరుద్దీన్, కల్వల గ్రామ సదర్ పాష, షేక్ సర్వర్, షేక్ జావెద్, షేక్ మజీద్, షేక్ ముజాహిద్, షేక్ సొహైల్, షేక్ సద్దాం, మహ్మద్ అబ్దుల్లా, మహ్మద్ అయూబ్, మహ్మద్ అమీర్ పాష, షేక్ యూనస్ తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగులను పల్చన చేసేలా మాట్లాడవద్దు
### బోనసులు, జీతాలు పెంచాలని అడగట్లే
### సీఎం వ్యాఖ్యలు విచారకరం
### టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్, ఆడిట్ కన్వీనర్ సముద్రాల శేషగిరిరావు

పాలకుర్తి మే 06 మేజర్ న్యూస్ (సూర్య)ఉద్యోగులు బోనసులు అడగడం లేదు సంక్షేమ పథకాలను నిలిపివేసి జీతాలు పెంచమని అడగడం లేదు న్యాయంగా రావలసిన డిఏలు ప్రకటించాలని దాచుకున్న జిపిఎఫ్ జిఎల్ఐసి నగదును అవసరాలకు ఇవ్వాలని మాత్రమే అడుగుతున్నామని టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్, ఆడిట్ కన్వీనర్ సముద్రాల శేషగిరిరావు లు అన్నారు. సోమవారం పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగులను పల్చన చేసేలా మాట్లాడడం సరికాదు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు వారికి రావలసిన నగదు ప్రయోజనాల కోసం 16 మాసాలుగా ఎదురుచూస్తున్నారు. తమ సర్వీస్ కాలంలో దాచుకున్న డబ్బులు మాత్రమే అడుగుతున్నారు. ఇలాంటివి ఈ ఆర్థిక సంవత్సరంలో పరిష్కరిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి ఇప్పుడు మాట మార్చి ప్రజల్లో ఉద్యోగులను పలుచన చేయడం విచారకరం. ముఖ్యమంత్రి హెూదాలో ఉండి చర్చలు, సంప్రదింపుల ద్వారా సమస్యలు పరిష్కరించాలి తప్ప కుటుంబం అంటూనే బజారున పడేయడం సమంజసం కాదు.అక్టోబర్ 24 ఐకాసా ప్రతినిధులతో సమావేశమైన సీఎం మూడు గంటల పాటు ఉద్యోగుల సమస్యలను ఓపిగ్గా విన్నారు. ఆర్థికేతర సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ సంఘ ఉప సంఘాన్ని నియమిస్తామని చెప్పారు ఆరు నెలలు గడిచిన గంట సమయం ఇచ్చి క్యాబినెట్ సబ్ కమిటీ గాని, ప్రభుత్వ%శీ% గాని సమస్యలపై చర్చించింది లేదు. ఉద్యోగులతో సత్సంబంధాలు కొనసాగించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంటే క్యాబినెట్ సబ్ కమిటీ లేదా ముఖ్యమంత్రి ఐకాస ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని వారన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నుండి రక్షించుకుందాం






### భద్రత సూచనలు పాటిద్దాం
### డిఇ టెక్నికల్ పెద్దిరాజు

కేసముద్రం, మే 6,మేజర్ న్యూస్ (సూర్య):నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యుత్ వారోత్సవాలలో భాగంగా డిఈ టెక్నికల్ పెద్దిరాజు విధ్యుత్ భద్రత పై వినియోగదారులకు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఇందులో భాగంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాలు నిమిత్తం వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు,కరెంటు మోటార్లు కాని పైపులు కాని ఫుట్ వాల్యూమ్ లను ఏమరుపాటు తో తాకకూడదని,పొరపాటున కరెంటు ప్రసారం జరిగి ప్రమాదం సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వర్షాలు పడినప్పుడు విద్యుత్ స్తంభాలను, తెగిపడిన తీగలను,స్టార్టర్ లను మోటార్లను తాకరాదని, వేలాడుతున్న కరెంటు తీగల గురించి లైన్లను చెట్ల కొమ్మలను తాకి మంటలు లేస్తే అధికారులకు తెలిపాలని, లూజ్ తీగలు, ఎలాంటి ప్రమాదాల గురించి అయినా మీకు దగ్గరలోనే కరెంట్ ఆఫీస్ కు, సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు.డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద అనధికారికంగా ఫ్యూజ్ లను మార్చడం,కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం,సర్వీస్ వైర్లను వీధి దీపాలను సరి చేసేందుకు ఇతరులు విద్యుత్ స్తంభాలను ఎక్కరాదని, సంస్థ సిబ్బంది సహాయం కోరడం తప్పనిసరిగా పాటించాలని,ఇంటి వరండాలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ దగ్గరలో జిఐ వైర్ ను దండెం గా పెట్టి తడి బట్టలు ఆరవేయడం ప్రమాదకరమని తెలిపారు. ఎవరైనా కరెంట్ షాక్ కు గురైతే దగ్గర్లోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలనే ఆత్రుతతో ప్రమాదం సంబంధించిన వ్యక్తిని ముట్టుకోకూడద ని,షాక్ కు గురైన వ్యక్తిని సేవ్ చేయడానికి కరెంట్ సరఫరా కాని వస్తువులను వాడడం సరైన పరిష్కారం అన్నారు.ఈ కార్యక్రమం లో డిఈ టెక్నికల్ పెద్దిరాజం,డిఈ ఆపరేషన్ విజయ్, ఏడిఈ కేసముద్రం ప్రశాంత్,ఏఈ కేసముద్రం,ఇనుగుర్తి రాజు, సబ్ ఇంజనీర్ కరుణాకర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల వికాస సేవలను సద్వినియోగం చేసుకోవాలి



### - సెంటర్ కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర
### - నిరుపేద వృద్ధులకు వీల్ చైర్స్ పంపిణీ

మరిపెడ,మే 06,మేజర్ న్యూస్(సూర్య):బాల వికాస సంస్థ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ సెంటర్ కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర అన్నారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని బాల వికాస కార్యాలయంలో అమెజాన్ కంపెనీ వారు అందించిన వీల్ చైర్స్ ను బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంధసిరి ఉపేంద్ర మాట్లాడుతూ కాళ్లు లేక పూర్తిగా నడవలేని స్థితిలో ఉన్న రెండు గ్రామాలకు చెందిన నిరుపేద వృద్ధులకు వీల్చైర్స్ అందించినట్లు ఆమె తెలిపారు.బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో గ్రామాలలో అనేక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో సెంటర్ సహా కోఆర్డినేటర్ జుజారి ఉపేంద్ర, మూడు వినోద,రాజబాబు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి..!
### -సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్య



మరిపెడ,మే 06,మేజర్ న్యూస్(సూర్య):అర్హులైన పేదలందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యులు అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని సిపిఐ (ఎం) మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సమావేశంలో సిపిఐ (ఎం) జిల్లా నాయకులు గునుగంటి మోహన్,మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజయ్య,మండల కమిటీ సభ్యులు కొండ ఉప్పలయ్య, కందాల రమేష్,దొంతు మమత,తదితరులు పాల్గొన్నారు

### నర్సయ్య భౌతిక దేహాన్ని సందర్శించి వారి కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన రాపాక



పాలకుర్తి మే 06 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాలమేరకు బొమ్మెర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొంకురి చిన్న నరసయ్య నిన్న సాయంత్రం అనారోగ్యంతో మరణించగా మంగళవారం ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి,నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ వంగల అశోక్,సీనియర్ నాయకులు రాపాక రవి,గోలి ఐలయ్య,శివరాత్రి కొమురయ్య,వంగల పరశురాములు,నాందేటి ఎల్లయ్య,యూత్ నాయకులు బత్తిని అశోక్ గౌడ్,జోగు అంజి తదితరులు,తదితరులు పాల్గొన్నారు.

### ఆటోఫల్టీ ఘటనలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, మే 6.ఒడ్డుగూడెం గ్రామం చెందిన తాటి ముత్తయ్య మరి కొంతమంది కలిసి ఆటోలో బొడ్రాయి ప్రతిష్ట కొరకు మేక ను కొనడం కోసం మహబూబాబాద్ వెళుతుండగా బయ్యారం మండలంలోని కొత్తపేట గ్రామ సమీపంలో ఆటో పల్టీ కొట్టడంతో తాటి ముత్తయ్యకు, ఇద్దరు ముగ్గురు వ్యక్తులకు బలంగా దెబ్బలు తగలగా తాటి ముత్తయ్య ను ఖమ్మం మమత హాస్పిటల్ చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మంగళవారం నాడు చనిపోయాడని మృతుని భార్య తాటి అంజమ్మ తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ చుంచు సురేష్ పై బయ్యారం ఎస్ఐ కే.తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి






### సిఐటియు ఆధ్వర్యంలో షాపు యాజమాన్యంకు సమ్మె నోటీసు అందించిన కార్మికులు
### సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

పాలకుర్తి మే 06 మేజర్ న్యూస్ (సూర్య)కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న కార్మికులకు పిలుపునిచ్చారు.మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు షాపు యాజమాన్యం కు అందజేశారు.అనంతరం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ దేశంలో గత 12 సంవత్సరాలుగా పరిపాలన నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులు అనిచివేసే విధంగా బ్రిటిష్ కాలం నాడు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకు వచ్చిందని ఎనిమిది గంటల పని స్థానంలో 12 గంటలు పని పెంచే విధంగా లేబర్ కోడ్లలో పొందుపరిచిందని విమర్శించారు.కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా కార్పొరేట్ అనుకూల విధానాలు తీసుకుంటూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ. మరోవైపు దేశంలో పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మిక వేతనాలను పెంచాల్సిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా. కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికులు కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏనుగతల వెంకన్న, షేర్ సమ్మయ్య, కుమార్, పరశురాములు, పెండ్లి భాస్కర్, ఎల్లయ్య, తోటరాజు, ఏనుగ తల సమ్మన్న, రాజు, పెద్దాపురం, దామోదర్, కొమురయ్య సారయ్య, కరీం తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే టీబీ నియంత్రణ సాధ్యం





### - డాక్టర్ గుగులోతు రవి

మరిపెడ,మే 06,మేజర్ న్యూస్(సూర్య):అవగాహనతోనే టీబీ నియంత్రణ సాధ్యమవుతుందని మరిపెడ ప్రభుత్వ వైద్యాధికారి గుగులోతు రవి అన్నారు. మంగళవారం ఆయన అవగాహన సదస్సు నిర్వహించి వారు మాట్లాడుతూ టీబీ నిర్ధారణ కోసం తెమడ (స్పూటం) పరీక్షల నిమిత్తం 69 శాంపిల్స్ మండలంలోని ఉన్న వివిధ గ్రామాల నుండి ఆశ ఆరోగ్య కార్యకర్తలు తీసుకొని రావడం జరిగిందని క్షయవ్యాధిపై అవగాహనతోనే రోగి ప్రాణాలను కాపాడడంతో పాటు వ్యాప్తిని నియంత్రించగలమని ఆయన అన్నారు.క్షయ నివారణ అనేది సమాజంలోని ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలన్నారు.టిబి బ్యాక్టీరియా సాధారణంగా దగ్గు,తుమ్ముల సమయంలో గాలిలోకి విడుదలయ్యే చిన్న బిందువుల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందన్నారు.టీబి వ్యాధి ఉన్నవారు దగ్గినప్పుడు, మాట్లాడినప్పుడు, తుమ్మినప్పుడు, పాడినప్పుడు,నవ్వినప్పుడు వారు టీవీని ఇతరులకు వ్యాప్తి చేస్తారు.అకారణంగా బరువు తగ్గడం నియంత్రణ దగ్గు రాత్రిపూట చెమటలు రావడం విపరితమైన జ్వరం ఉన్నట్లయితే వైద్యుడిని సంప్రదించ వలసింది ఉంటుందన్నారు.రోగ నిరోధిక వ్యవస్థ బలహీనంగా ఉన్న పిల్లలు,వృద్ధులకు టిబి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని మధుమేహం, కిడ్నీ వ్యాధులు,హెచ్ఐవి తో బాధపడుతున్న వారిలో టీవీ వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని పోషకాహార లోపం సిలికోసిస్ ఉన్నవారి లోను ఈ వ్యాధి సోకుతుంది ఆర్థరైటిస్, సోరియాసిస్,వ్యాధిగ్రస్తులను టీవీ సోకుతుంది.ఈ వ్యాధి సోకిన వ్యక్తులకు సాధారణంగా వెన్నునొప్పి దృఢత్వం లోపించడం వంటి సమస్యలు వస్తాయి అని అలాగే క్షయ వ్యాధి వల్ల వచ్చే ఆర్థరైటిస్ సాధారణంగా తుంటి,మోకాళ్ల నొప్పులను పెంచుతుంది.క్షయ అంటువ్యాధి మహిళ, మగవారికి లింగ భేదములతో సంబంధం లేకుండా ఎవరికైనా వచ్చే అవకాశం ఉందన్నారు. ఊపిరితిత్తులకు ఎక్కువగా ఇది సోకుతుంది.రెండు వారాలకు మించి దగ్గు సాయంత్రం పూట జ్వరం రావడం ఆకలి మందగించడం జాతిలో నొప్పి లింపు గ్రాండులో నొప్పి, తమ్ముడలో రక్తం చారలు కనబడడం ఈ వ్యాధి లక్షణంగా చెప్పవచ్చు అన్నారు.క్షయ వ్యాధి శరీరంలో ఏ భాగానికైనా రావచ్చు అని గోరు, వెంట్రుకలకు మాత్రం రాదు అన్నారు.రక్తప్రసరణ జరిగే ప్రదేశాలలో ఈ వ్యాధి వస్తుంది ఊపిరితిత్తులకు కాకుండా శరీరంలోని ఏ ఇతర భాగాలకు వస్తే ఆ వ్యాధిని ఎకస్ట్రా పల్మనరీ టిబి అంటారు.టీవీ రోగులకు ప్రభుత్వం ఉచిత వైద్యం అందిస్తుందన్నారు.టీబీ లక్షణాలు ఉన్నట్లుగా అనుమానం ఉన్నవారు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా జిల్లా క్షయాన్ని నివారణ కార్యాలయంలో సిబినాట్, ట్రూనాట్ కార్డియాలజీ, బేసుడు న్యూ క్లిక్ యాసిడ్ అప్లిఫికేషన్ టెస్టింగ్ ద్వారా పరీక్ష కాకుండా మిగతా బయాలజీ పరీక్ష చేయవచ్చు తద్వారా రెండు గంటలలో వ్యాధిని నిర్ధారించవచ్చున్నారు.రోగి స్థితిగతులకు అనుగుణంగా చికిత్స అందిస్తాం, వారందరికీ కూడా టీబీ మందులు అందించడం జరుగుతుంది పిల్లలకు బీసీజీ వ్యాక్సినేషన్ ఇవ్వాలి.వ్యాధి నిర్ధారణ అయినవారు విధిగా డాక్టర్లు చెప్పినట్టు మందులు వేసుకోవాలి.వ్యాధి లక్షణాలు తగిన వైద్యం మధ్యలో ఆపకూడదు మందులు వాడే సమయంలో రియాక్షన్లు వస్తే భయపడకుండా డాక్టర్ను సంప్రదించాలని రోగుల ఇంట్లో ఆరేళ్ల లోపు పిల్లలు ఉంటే డాక్టర్ సలహా మేరకు మందులు ఇప్పించాలి. వ్యాధి నిర్ధారణ అయినట్లయితే టీవీ మందులు ఆశా వర్కర్ల ద్వారా ఇప్పించడం జరుగుతుందన్నారు.టీబీ వ్యాధికి నిర్ధారణ పరీక్షలు మందులు పూర్తిగా ఉచితంగా అందిస్తామన్నారు.టీవీ మందులు వాడుతున్న వారికి పోషకాహార సహాయం కింద నెలకు రూ.500 చొప్పున ఆరు నెలల కాలానికి అందిస్తారని వారు తెలియజేశారు.అదేవిధంగా మంగళవారం ఆశా డే సందర్భంగా వైద్య సిబ్బందితో జాతీయ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, సూపర్వైసోర్స్ కృష్ణ, సుదర్శన్,ఆచార్యులు,లక్ష్మీ కుమారి,మాధవి,పల్లె దవాఖాన సిబ్బంది, ఏఎన్ఎంఎస్,ఆశ ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి భద్రతపై నిర్లక్ష్యం వహించరాదు డివిజనల్ ఇంజనీర్ పెద్దిరాజం





గూడూరు మే 6 మేజర్ న్యూస్ (సూర్య ): విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని భద్రతపై నిర్లక్ష్యం వహించే రాదని డివిజనల్ ఇంజనీర్ పి పెద్దిరాజం అన్నారు మంగళవారం రోజున మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరీ ఫంక్షన్ హాల్ లో విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా గూడూరు సబ్ డివిజన్ స్టాఫ్ తో ఏడిఈ శ్రీమతి కే కవిత ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్) పెద్ది రాజం మహబూబాబాద్ డివిజనల్ ఇంజనీర్ శ్రీ. పి విజయ్ కుమార్ హాజరు అయ్యారు. ముందుగా డి ఈ టెక్నికల్ మాట్లాడుతూ, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి, భద్రత పై నిర్లక్ష్యం వహించరాదు అని తెలిపారు. ప్రజలకు విద్యుత్ భద్రత గురించి అవగాహన కలిగించే భాధ్యత ఉందన్నారు. ఎల్ సి హాలో నికాలా సరదాగా లు తీసుకునే సమయం లో ఆత్రుత పడకూడదని ఎర్త్ రాడ్, హెల్మెట్, గ్లోవ్స్, వాడే విధానం గుర్తు చేసి ముగించారు. అనంతరం డి విజయ్ మాట్లాడుతూ సిబ్బంది తాము చేసే పనుల్లో విధిగా భద్రత సూత్రాలు పాటించాలన్నారు. వినియోగదారుల ఇంట్లో వెలుగులు నింపే సిబ్బంది తమ క్షేమం గురించి కూడా గుర్తుంచుకోవాలి అన్నారు. ప్రతిజ్ఞ ని తప్పనిసరిగా పాటించాలని తెలియచేస్తూ ప్రజలలో కూడా చైతన్యం కలిపించాలి అని కోరారు. సిబ్బంది తమ పనులలో భాధ్యత వ్యవహరించాలని ఎక్కడ కూడా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వినియోగదారులు నాణ్యమైన పరికరాలు వాడేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం విద్యుత్ ని పొదుపు గా వాడాలని పర్యావరణాన్ని కాపాడాలని వినియోగదారులను కోరారు. అనంతరం విద్యుత్ సిబ్బందితో విద్యుత్ భద్రతా ప్రతిజ్ఞ చేయించారు భద్రత పొదుపు సూత్రములు పోస్టర్ ఆవిష్కరణ చేయించారు , ఈ కార్యక్రమంలో ఏఈ ప్రణీత్ సబ్ ఇంజనీర్ లక్ష్మణ్ మెట్టు రామ్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారి అకిరా నందన్ ను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి మే 06 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి పట్టణ కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి యువజన నాయకుడు కాశబోయిన సాయి-కళ్యాణి ల కుమారుడు కాశబోయిన అకిరా నందన్ ప్రధమ పుట్టినరోజు వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఆయన వెంట భారత రాష్ట్ర సమితి మండలఅధ్యక్షుడు పసునూరి నవీన్, కందుకూరు రాజేంద్రచారీ, లాకావత్ వెంకట్ నాయక్, లకావత్ సురేష్ నాయక్, దొంతమల్ల గణేష్, గాదేపాక శ్రీనివాస్, ముత్తోజు రాము, చిలువేరు గజేందర్, మహమ్మద్ రాజ్ మహమ్మద్, ఎడవెల్లి రమేష్ రాజా, గుంజే శివ మరియు పట్టణ ముఖ్య నాయకులు యువజన,సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి









### కొత్తగూడ మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ
### కొత్తగూడ ఎస్ ఐ పి కుశ కుమార్
### జెడ్ పి ఎస్ ఎస్ పొగుళ్ళ పలి
### ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విష్ణువర్ధన్ రావు

కొత్త గూడ,మే 06 (మేజర్ న్యూస్ సూర్య) ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే ఉచిత శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ,ఎస్.ఐ,కుశకుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ విష్ణువర్ధన్ రావు, అన్నారు. మంగళవారం రోజున కొత్త గూడ మండల లోని పొగుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోమండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ, ఎస్ ఐ పి.కుశ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిహెచ్ విష్ణువర్ధన్ రావు, ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విష్ణువర్ధన్,రావు, మాట్లాడు తూ విద్యార్థులకు గేమ్స్ అండ్ స్పోర్ట్స్,స్పోకెన్,ఇంగ్లీష్,డ్రాయింగ్,క్రాఫ్ట్,కంప్యూటర్ అంశాలు తెలుసుకోవడం కోసం ఈ శిక్షణ తరగతులు ఎంతగానో,ఉపయోగపడతాయని, ప్రభుత్వం ఎన్నో ప్రయాసలు కూర్చి ఈ సమ్మర్ క్యాంప్ ని నిర్వహిస్తుందని దాన్ని మండలంలోని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకొని వారు రాబోయే తరగతి యొక్క నైపుణ్యాలకు పెంపొందించుకోవాలని అదేవిధంగా క్యాంపు సందర్భంగా విద్యార్థులకు అల్పాహారాన్ని కూడా అందిస్తున్నామని దానిని కూడా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకొని కమ్యూనికేషన్ స్కిల్స్ మ్యాథ్స్ లో నైపుణ్యం మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఎస్ఐ, పి కుశ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్వహించే సమ్మర్ క్యాంపు తరగతులను అత్యంత ఆహ్లాద వాతావరణంలో క్రమశిక్షణతో భాషా నైపుణ్యాలను సరళమైన లెక్కలను నేర్చుకోని తమ భవిష్యత్తును రాబోయే తరగతి,కొరకుతీర్చిదిద్దుకోవాలని, వేసవి సెలవుల్లో విద్యార్థులు ఆటపాటలతో నైపుణ్యాలను నేర్చుకోవాలి అనిఅన్నారు. ఈకార్యక్రమంలో,ఉపాధ్యాయులు, ఎన్. భాస్కర్, ఎం. సుమన్, డి. సుధాకర్, ఎం. డి. పాషా మియా, బి.నర్సయ్య, ఎం. రాజ్ కుమార్, జే జుమేలాల్, వి. మాధవి, వి, మదన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం రైతన్నకు తీరని నష్టం

### తడిసి ముద్దైన ధాన్యం, శోక సముద్రంలో అన్నదాత
### అకాల వర్షాలకు నష్టపోయిన రైతన్నలకు రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టాన్ని చెల్లించాలి
### తడిసిన ప్రతి గింజను షరతులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చెయ్యాలి
### డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్.



కేసముద్రం, మే 6 ,మేజర్ న్యూస్ (సూర్య):ఆరుగాలం కష్టపడి ఎండను, వానను లెక్కచేయకుండా చంటి పాపవాలె చూసుకుంటూ వడ్లు అలికే దగ్గరి నుండి పంటను అమ్మేవరకు అడుగడుగునా కష్టాలను నష్టాలను ఛేదించుకుంటూ దేశానికి అన్నం అందించే చేతులు నేడు అకాల వర్షాల కారణంగా అదే రైతన్న చెయ్యి చాచే పరిస్థితి వస్తుంది.పంట వేసే క్రమంలో నకిలీ విత్తనాల వలన మోసపోతూ, నకిలీ పురుగు మందుల వలన మోసపోతూ పంట దిగుబడి సరిగా రాక అయోమయంలో ఉన్న అన్నదాతపై ములిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు అకాల వర్షం అన్నదాత జీవితాన్ని చావుకి దగ్గర చేసింది. వ్యవసాయంలోనే సాయం ఉంది గానీ అన్నదాతకు సాయం చెయ్యలేక పోతున్నాయి అన్నదాత కళ్లలో ఆనందం చూసి ఓర్వలేక ఈ ఆకాల వర్షాలు వారిని తీవ్ర నష్టాల్లోకి నెట్టివేయ బడుతున్నాయి. ఇన్ని జరిగినా కూడా ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాత సమస్యలపై అంటి ముట్టనట్టు ఉండడం చాలా దురదృష్టకరమని, వెంటనే పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించాలని, తడిసిన ప్రతి ధాన్యపు గింజను షరతులు లేకుండా ప్రభుత్వాలే కొనుగోలు చేయాలని డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## క్లాస్మేట్ కుటుంబానికి అండగా నిలిచిన తోటి క్లాస్మేట్స్



గూడూరు మే 6 మేజర్ న్యూస్ (సూర్య ): క్లాస్మేట్ కుటుంబానికి అండగా నిలిచిన తోటి క్లాస్మేట్ మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 1995-96 పదవ తరగతి చదివిన నాయకపల్లి గ్రామానికి చెందిన మేనురాతి వెంకటలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా తోటి క్లాస్మేట్స్ మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం చెప్పి వారి కుటుంబ సభ్యులకు. 38000. వేల రూపాయలు. ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో గోవర్ధనం మురళి నూకల సురేందర్ బోడ ఎల్లయ్య ఎండి మహమ్మద్ కనుకుల రాంబాబు ఊకె లక్ష్మయ్య పానుగంటి వెంకటాచారి. తముతక బయన్న. తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం..అపార నష్టం ఈదురు గాలుల బీభత్సంతో.. దెబ్బతిన్న పంటలు



భీమదేవరపల్లి, మే 06(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. అకాల వర్షానికి వరి రైతులకు అపార నష్టం కలిగింది. ఈదురు గాలులతో కూడిన వర్షానికి చేతికి వచ్చిన వరి పంట నేలపాలైంది. ఇప్పటికే కోసిన వరిపంటను కల్లాల్లో ఆరబెట్టగా ఒక్కసారిగా వర్షం రావడంతో ధాన్యం తడిసి ముద్దైంది. దీంతో రైతన్నలకు అపార నష్టం కలిగించింది. ఈదురు గాలులతో కూడిన వర్షానికి మండల వ్యాప్తంగా సుమారుగా 42 ఎకరాల్లో వరి పంట నష్టం జరిగిందని మండల వ్యవసాయ విస్తరణ అధికారిణి పద్మ తెలిపారు. ఈ సందర్భంగా గట్లనర్సింగాపూర్ గ్రామంలో వడగళ్ల వర్షంతో దెబ్బతిన్న పంట పొలాలను మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి కాంతారావు, ఏఈఓ సాధనతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా మండలంలో మామిడి రైతులకు కూడా తీవ్ర నష్టం వాటిల్లింది.

# ఇందిరమ్మ ఇండ్లు ఇష్టారాజ్యమా..!!



### ఇందిరమ్మ కమిటీలు బోగస్ అర్హులకే ఇండ్లు ఇవ్వాలి బి.ఆర్.యస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్

పాలకుర్తి మే06 మేజర్ న్యూస్ (సూర్య)ఃకాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్లు ఇష్టారాజ్యంగా మంజూరు చేస్తున్నారని మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ ఆరోపించారు. మంగళవారం బిఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలోపాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి తో కలిసి నవీన్ మాట్లాడుతూపాలకుర్తిలో దయాకర్ రావు ఏం అభివృద్ధి చేశాడని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పిటీసీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుస్తామని అనడం వల్ల అవివేకానికి నిదర్శనమని, పాలకుర్తి అభివృద్ధిలో దయాకర్ రావుకు చెరగని ముద్ర ఉందని అన్నారు.రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం, మహిళలకు 2500 పెన్షన్ వంటి సంక్షేమ పథకాలకు పంగనామాలు పెట్టిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.కాల్వలకు సాగునీరు అందక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు.పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ల ట్యాంకులు 90% పనులు పూర్తయ్యాయని, భూసేకరణలో జాప్యం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ఆగాయం చెప్పారు.ఎమ్మెల్యే ఎన్నికల్లో మిమ్మల్ని గెలిపించిన నాయకులకు వేదికపై స్థానం లేదని, మీ పార్టీలో కుమ్ములాటలను ముందు చక్కదిద్దుకోవాలని హితువు పలికారు.మీ పార్టీలో మీకు వ్యతిరేకంగా నాయకులు తిరుగుబాటు చేస్తున్నారని... వాటిని విస్మరించి, మంత్రి దయాకర్ రావు పై విమర్శలు చేయడం మానుకోవాలన్నారు.ఎమ్మెల్యేగా గెలిచి 16 నెలలు కావస్తున్న గ్రామాల్లో ఒక్క శిలాఫలకం కూడా వేయలేదని, ఇప్పుడు పాలకుర్తికి మినీ స్టేడియం తీసుకువస్తానని అనడం హాస్యాస్పదంగా ఉందని, మాజీ మంత్రి దయాకర్ రావు మంజూరు చేసిన పెండింగ్ పనులను ముందు పూర్తి చేయాలన్నారు.పాలకుర్తిలో మాజీ మంత్రి దయాకర్ రావు చేసిన అభివృద్ధి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉందని.. పాలకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో వార్డు స్థాయి నుండి ఎంపీటీసీ, సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసి స్థానం వరకు గులాబీ పార్టీ క్లీన్ స్విప్ చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కారు పోతుల వేణు, నాయకులు దొంతమల్ల గణేష్, జంపాల అంజయ్య, జంపాల రాజు, పుస్కూరి కళింగరావు, లకావత్ వెంకట్ నాయక్, విష్ణు, గూడ దామోదర్, కత్తి సైదులు, తాడెం రవి, గాదపాక శ్రీనివాస్, కొల నారాయణ, దాసరి మధు, గడ్డం హరికృష్ణ, మంద కుమారస్వామి, యాకూబ్ నాయక్, గర్వందుల మల్లేష్, రాజ్ మహ్మద్

## పాలకుర్తి ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన స్థానిక ఎమ్మెల్యే



### త్వరలో నూతన వసతులు కల్పిస్తామని హామీ

పాలకుర్తి మే 06 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్‌లో ఉన్న వాస్తవ పరిస్థితులను పరిశీలించిన వారు, అక్కడి పరిసరాలను కూడా సందర్శించారు. అనంతరం ప్రయాణికులతో ముఖాముఖి మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సౌకర్యాల లోపాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు తాగునీరు సౌకర్యం లేకపోవడాన్ని, భద్రతా పరికరాలు లేకుండటాన్ని, కాంపౌండ్ వాల్ లేదంటూ గోడులేని స్థితిని ఎమ్మెల్యే గారికి వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణించేందుకు బస్టాండ్‌లో తగిన సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకుంటాం. త్వరలోనే పాలకుర్తి ఆర్టీసీ బస్టాండ్‌లో తాగునీటి సౌకర్యం, సీసీ కెమెరాలు, కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడతాం అని స్పష్టం చేశారు.అలాగే, బస్టాండ్ పరిసరాల్లో పారిశుధ్య పరిరక్షణకూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ప్రయాణికుల సౌకర్యమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, ప్రజల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎస్సై లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరాగాని కుమారస్వామి, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మాదాసు హరీష్,పెనుగొండ రమేష్,ఎండీ సలీం,పన్నీరు వెంకన్న,గాదెపాక ఎల్లయ్య,మహేందర్ రెడ్డి,సురేష్ రెడ్డి,సీత రాములు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఆర్టీసీ అధికారులు, పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వ్యక్తి మృతి..



కేసముద్రం, మే 6 ,మేజర్ న్యూస్ (సూర్య): మద్యం మత్తులో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మృతుడు చీకటి లోకేష్ భార్య గత పది సంవత్సరాల క్రితం కుటుంబ కలహాల కారణంగా వెళ్లిపోయింది. ఈ క్రమంలో లోకేష్ మద్యానికి బానిసై చిన్న చిన్న పనులు చేసుకుంటూ మద్యం సేవిస్తూ ఇంట్లో ఒంటరిగానే ఉంటున్నాడు. మంగళవారం లోకేష్ ఇంట్లో నుండి దుర్వాసన రావడంతో ఇరుగు పొరుగువారు వెళ్లి చూడగా మృతదేహం కనిపించింది. స్థానికులు కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం అందించారు.లోకేష్ గత రెండు ,మూడు రోజుల క్రితం మద్యం తాగి తన ఇంట్లో పడుకొని చనిపోయి ఉంటాడని,మృతి పై ఎలాంటి అనుమానాలు లేవని మృతుడి అన్న వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీధర్ రాజు తెలిపారు.

### నేడే రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు
### ఏవో అబ్దుల్ మాలిక్



గూడూరు మే 6మేజర్ న్యూస్ (సూర్య ): నేడే రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించబడుతుందని ఏవో అబ్దుల్ మాలిక్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో 8:30 ఉదయం.ఏర్పాటు చేస్తున్న శాస్త్రవేత్తలు రైతు ముంగిట్లో కార్యక్రమానికి రైతులు ప్రజా ప్రతినిధులు అధికారులు అధిక సంఖ్యలో వచ్చి కృషి విజ్ఞాన కేంద్రం, మల్యాల శాస్త్రవేత్తల ద్వారా వానా కాలానికి అనువైన పంటల సాగు, విత్తనాల ఎంపిక గ్రామ గ్రామానికీ టీజేటీ ఏయూ విత్తనాల పంపిణీ అంశాల పై వారి యొక్క అమూల్యమైన సందేశాలు మీ సందేహాలు నివృత్తి చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని సమస్త రైతు సోదరులు ఆహ్వానితులే. కావున రైతులు అత్యధిక సంఖ్యలో హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు.

### బిజెపి మండల అధ్యక్షుడిగా బస్వ భాస్కర్



దేవరుప్పుల మే 06 మేజర్ న్యూస్ (సూర్య):భారతీయ జనతా పార్టీ దేవరుప్పుల మండల అధ్యక్షుడిగా బస్వ భాస్కర్ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ గతంలో బూత్ అధ్యక్షుడిగా మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా క్రియాశీల కంగా పలు పదవులలో సమర్థవంతంగా పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేయగా రాష్ట్ర పార్టీ దానిని గుర్తించి పార్టీ బలోపేతానికి నా వంతు సహకారం అందించే విధంగా నన్ను ప్రోత్సహించి నాపై అధ్యక్ష పదవి బాధ్యతలు పెట్టినందుకు బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కాంటెస్టెడ్ లేగ రామ్మోహన్ రెడ్డి కి జిల్లా, మండల నాయకులకు, క్రియాశీల సభ్యులకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ ఆదేశాల మేరకు తూచా తప్పకుండా వ్యవహరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై ప్రజల తరపున పార్టీ తరపున వైఫల్యాను ఎండగడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక మెజార్టీ స్థానాల్లో కాశాయం జెండా ఎగిరేవడమే నా ధ్యేయమని అన్నారు.

# ఘనంగా చత్రపతి సాహు మహారాజ్ 103 వ వర్ధంతి



ఖ గూడూరు మే 6 మేజర్ న్యూస్ (సూర్య): మంగళవారం రోజున గూడూరు మండల విద్యా వనరుల కేంద్రంలో చత్రపతి సాహు మహారాజ్ 103వ వర్ధంతిని సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య హాజరై మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో దళిత బహుజనుల బ్రాహ్మణుల పెత్తనం నుంచి విముక్తి చేయడానికి సైదాంతికంగా పాలనాపరంగా మహాత్మా జ్యోతిబాపూలే చత్రపతి శివాజీల వారసుడిగా కృషిచేసి భవిష్యత్తు భారతానికి సామాజిక న్యాయ ప్రజాస్వామిక తాత్విక పునాదిని ఏర్పరచి ప్రజల రాజుగా మిగిలిపోయిన మహానీయుడు రాజశ్రీ చత్రపతి సాహు మహారాజ్ అన్నారు. పితృ సామ్య కుల మత వ్యవస్థల వల్ల స్త్రీల మీద జరుగుతున్న అమానుశాలని గ్రహించిన సాహెూ మొదట తన భార్య లక్ష్మీబాయికి యూరోపియన్ టీచర్ల ద్వారా ఆధునిక విద్యను చెప్పించాడు సంగీతంలో చిత్రలేఖనంలో ఎంబ్రాయిడరీ లో శిక్షణ ఇప్పించాడు. కొల్లాపూర్ సంస్థానంలో బాలికల కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ప్రారంభం చేశారు. ఉన్నత విద్యలోకి బాలికలను ప్రోత్సహించేందుకు ఉపకార వేతనాలు ప్రోత్సాహక బహుమతులు ఏర్పాటు చేశాడు. కొల్లాపూర్ రాజారాం కాలేజీలో బాలికలకు ప్రత్యేక విభాగం ఏర్పరిచారు. వెనుకబడిన ఆడపిల్లలకు ఉచిత భోజన వసతి సదుపాయాలు కల్పించారు. 1919 జూన్ లో బాల్య వివాహాల రద్దు చట్టం వచ్చింది కులాంతర వర్ణాంతర వివాహాలను చట్టబద్ధం చేస్తూ చట్టం తెచ్చిన కొల్లాపూర్ స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ 1918 ప్రకారం ఎందరో యువతీ యువకులు తమకు నచ్చిన భాగస్వామ్యాలను ఎన్నుకున్నారు. విడాకులు మంజూరు చేయడంలో స్త్రీల నిర్ణయానికి ప్రాధాన్యతనిస్తూ 1919 ఆగస్టు రెండున విడాకుల చట్టం మరియు స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ అప్పుడు దేశంలో సంచలనాలను సృష్టించాయి. 1920 జనవరి 17న జోగిని దేవదాసి వ్యవస్థను రద్దు చేశారు. ప్రభుత్వం దేవదాసి ఇలా పునరావాసానికి చర్యలు తీసు కున్నారు 1919 జులైలో వ్యభిచార వృత్తిలో ఉన్న స్త్రీలకు పునరావాసాన్ని కల్పించాల్సిందిగా అధికారులను ఆదేశించారు అని అన్నారు. ఆయన ఒక సాధారణ రైతు కుటుంబానికి వెనుకబడిన కులాలకు చెందిన జ్యోతిరావు పూలే సామాజిక ఉద్యమకారుడు కావడంతో ఆశ్చర్యం లేదు కానీ ఒక రాజు అయిన సాహు మహారాజ్ ఎంత నిబద్ధతతో సామాజిక ఉద్యమాలలో నిర్వహించడం నిజంగా అరుదైన విశేషం కేవలం మహారాష్ట్రకే కాకుండా దక్షిణ భారతంలో జస్టిస్ పార్టీ ఉద్యమంతో పాటు భారతదేశంలో ప్రభావం చూపిన సాహు మహారాజ్ మే 6 1922 నా మరణించాడు. అతని మరణాంతరం అంతక్రియల సైతం బ్రాహ్మణేతర పురోహితుల చేత జరిగాయి అన్నారు .ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయనం వేదిక ఉపాధ్యక్షులు మోకాళ్ళ వెంకన్న, మండల అధ్యక్షులు చుంచ బాలయ్య, ఎంఆర్సి సిబ్బంది సుధాకర్, సంపత్, దళిత రత్న గ్రహీత బోడ ఎల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భూములు లాక్కుంటే మేమెట్ల బతకాలి: పేదలు






### మాకు జీవనాధారం ఆ సాగుభూములే అంటూ ధర్నా
### ప్రభుత్వం మాకు కేటాయించిన భూమిలో సబ్ స్టేషన్ ఎలా నిర్మిస్తారని ఆందోళన
### మా భూముల మాకే ఉండాలని ఎమ్మార్వోకు వినతి

దేవరుప్పుల మే 06 మేజర్ న్యూస్ (సూర్య):ప్రభుత్వం మాకు కేటాయించిన భూమిలో సబ్ స్టేషన్ నిర్మించొద్దని ధర్నాకు దిగిన బాధిత రైతులు. మంగళవారం దేవరుప్పుల మండలంలోని చిన్నమదూర్ రెవెన్యూ గ్రామం పరిధి రాంబోజిగూడెం శివారులోని 524, 525, 526, 527 సర్వే నెంబర్లలో ఉన్న 48 ఎకరాల భూమిని 87 మంది ఎస్సీ ఎస్టీ బీసీ కులాలకు చెందిన నిరుపేదలు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఒక్కో రైతుకు 18 గుంటలు చొప్పున గతంలో ప్రభుత్వం భూమి హక్కుకు సంబంధించిన పట్టాలు కూడా ఇచ్చింది. ఇటీవల ఆ భూములలో ప్రభుత్వం అభివృద్ధి పేరిట 132 కెవి సబ్ స్టేషన్ నిర్మించాలనే ప్రయత్నాలు చేస్తుందని, పేద కుటుంబాలకు చెందిన మేము సాగు చేసుకుంటున్న భూములను సబ్ స్టేషన్ నిర్మాణం కోసం వదులుకోమని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. ప్రభుత్వం సబ్ స్టేషన్ కట్టాలనుకుంటే మండలంలో ఇంకా చాలా చోట్ల ప్రభుత్వ భూములు సేద్యానికి పనికిరానివి ఖాళీగా ఉన్నాయని మండలంలో దుబ్బతండ, కడవెండి ,వాన కొండయ్య గుట్ట దగ్గర, దేవర్పుల మండల కేంద్రంలోని కాశవాడ ప్రాంతంలో, మన్ పహాడ్ గ్రామ పరిధిలో ప్రభుత్వ కాలి స్థలాలు ఉన్నాయని అక్కడ సబ్ స్టేషన్ నిర్మించుకోవడానికి అనువుగా ఉంటుందని అన్నారు. మేము సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములలో సబ్ స్టేషన్ నిర్మించి మా నోటిలో మట్టి కొట్టొదని మా భూములు లాక్కుంటే మేమెలా బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మా భూములు మాకే ఉండాలని అందుకు తమరు సహకరించాలని స్థానిక తహసీల్దార్ అండాలుకు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో చిన్నమదూర్ కు చెందిన శ్రీ వేణు గోపాలస్వామి ఫార్మర్ అసోసియేషన్, జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా, సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల నాయకులు, బాధిత రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### "భూభారతి"చట్టంపై రైతులు అవగాహన పెంచుకోవాలి

### న్యాయవాది తాళ్లపల్లి మధుకర్



భీమదేవరపల్లి, మే 06(మేజర్ న్యూస్ సూర్య):తెలంగాణ భూపరిపాలనలో నూతన అధ్యాయానికి నాంది పలికిన భూభారతి చట్టంపై రైతులు అవగాహన పెంచుకోవాలని న్యాయవాది తాళ్లపల్లి మధుకర్ సూచించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ చట్టం ద్వారా రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు. భూ భారతి చట్టం ద్వారా సాదా బైనామాలు, వాటి అమలు వేగవంతం అవుతాయని తెలిపారు. ఈ చట్టాన్ని ఎంతో నైపుణ్యం కలిగిన విజ్ఞానవంతులు రూపొందించారని, చట్టం అమలు చేయడానికి ఎలాంటి లొసుగులు జరగకుండా చట్టం ఏర్పడిందని అన్నారు. ఈ చట్టం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని, ఈ చట్టాన్ని ప్రభుత్వ అధికారులు ఉల్లంఘిస్తే బిఎన్ఎస్ యాక్ట్ 2023 ప్రకారం చర్యలు తీసుకోవచ్చన్నారు. భూభారతి చట్టాన్ని ప్రతి ఒక్కరు చదవాలని సూచించారు.

## విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు

### -ఎస్ ఈ జె.నరేష్

### -ఎల్లంపేట సబ్ స్టేషన్ లో పవర్ ట్రాన్స్ఫర్మ్ ర్ ఏర్పాటు



మరిపెడ, మే 6,మేజర్ న్యూస్ (సూర్య):విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా కు కృషి చేస్తున్నమని జిల్లా విద్యుత్ అధికారి జె.నరేష్ అన్నారు.మరిపెడ మండలం లో ఎల్లంపేట సబ్ స్టేషన్ లో 90 లక్షల ఖర్చుతో 5ఎంవిఏ నుండి 8ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసి ప్రారంభించారు.అలాగే గతం లో 18 లక్షల ఖర్చుతో రెండు బ్రేకర్ లను సమ్మర్ యాక్షన్ ప్లాన్ కింద ఛార్జ్ చేశారు. అలాగే మండలం లోని పలు విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో తొర్రుర్ డీ ఈ మధుసూదన్, డి ఈ సునీత, ఏం ఆర్ టీ ఏ డి ఈ, ఏ ఈ క్రాంతి, ఎల్లంపేట్ ఏ ఈ అజయ్,సబ్ ఇంజనీర్ ఎండి .రూబీనా, లైన్ ఇన్స్పెక్టర్ రమణయ్య , లైన్ మెన్ వెంకన్న, ఏ ఎల్ ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# పామ్ ఆయిల్ పంటలపై తగు జాగ్రత్తలు పాటించాలి




### ఫీల్డ్ ఆఫీసర్ బండారి ప్రవీణ్ కుమార్

ఆత్మకూరు ,మే 06, మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ఉన్న దుడ్డు నవీన్ ఆయిల్ పామ్ క్షేత్రంలో ఉద్యాన శాఖ మరియు రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మరియు నీటి యాజమాన్యం ఎరువులు డ్రిప్ నుండి ఇచ్చే విధానం చీడపీడలకు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి వివరించుచూ అలాగే రెండు సంవత్సరాలు గల ఆయిల్ ఫామ్ మొక్కల చుట్టూ జనుము వేసుకొని పూత దశలో మొదల్లలో వేయాలని రైతులకు తెలియజేసారు. అలాగే ఆయిల్ ఫామ్ పంట కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. సేల్ పాయింట్ కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు సిద్ధం చేస్తున్నారని 1993 చట్టం ప్రకారం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఈ సంవత్సరంలో ఆయిల్ ఫామ్ పంట హనుమకొండ జిల్లాలో మొదలవుతుందని తెలియజేశారు కొత్తగా వేసుకోవాలి అనుకునే రైతులు ఆసక్తిగా ముందుకు రావాలని కోరారు 2025బి2026 ఆర్థిక సంవత్సరానికి గాను అప్లికేషన్ తీసుకోబడుతుందని తెలియజేశారు. డ్రిప్పు 90% మరియు 80% సబ్సిడీతో మొక్కలు 90% సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఆత్మకూరు మండలం హార్టికల్చర్ అధికారిని మధులిక ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ మరియు కొత్తరీ కంపెనీ డిసిఓ శ్రీనివాస్ మరియు పెద్దాపురం చౌల్లపల్లి అగ్రంఫడ్ అక్క%శీ%పేట రైతులు పాల్గొన్నారు

# పార్టీలకు అతీతంగా నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

### పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్

దేవరుప్పుల మే 06 మేజర్ న్యూస్ (సూర్య):ఇండ్లు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ఒకటి. పారదర్శకంగా ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను గ్రామ సభలలో ప్రదర్శిస్తామని, రాష్ట్ర హౌసింగ్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే దేవరుప్పుల మండలంలోని ప్రతీ గ్రామంలో అర్హులైన ప్రతీ లబ్ధిదారుడికి ఇల్లు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల్లో ఇంటి జాగ ఉన్న జాబితా, జాగ లేని వారి జాబితా గ్రామసభల్లో పెట్టాలని, అర్హులైన వారిని పారదర్శకంగా అధికారులు ఎంపికకు చర్యలు చేపట్టాలని, పార్టీలకు అతీతంగా ఎంపిక జరగాలని, అవినీతికి తావు లేకుండా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా ఉండాలని, ఎంపిక చేసిన జాబితాను గ్రామాల్లో ప్రదర్శించాలని,



గ్రామసభలలోనే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జరగాలని ఆయన అన్నారు.

# నూతన డీఈవో బోజన్నను కలిసిన గోరంట్ల యాదగిరి



స్టేషన్ ఘనపూర్, మే06,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా నూతన డీఈవోగా బాధ్యతలు చేపట్టిన భోజన్న ను మండలవిద్యా వనరుల కేంద్రం కంప్యూటర్ ఆపరేటర్ సంఘం జిల్లా నాయకుడు గోరంట్ల యాదగిరి ముది రాజ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల గూర్చి విద్యా శాఖ అధికారికి వివరించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఏపీవో శ్రీధర్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర బాధ్యులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం ... బాలుడి నిండు ప్రాణం బలి

మహాదేవపూర్, మే 06, మేజర్ సూర్య న్యూస్: ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం ఓ పసివాడి ప్రాణం బలిగొంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం పెద్దంపేట గ్రామంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దంపేట గ్రామానికి చెందిన జనగామ శ్రావణ్ కుమారుడు జనగామ..... ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుడిని గ్రామపంచాయతీ చెందిన ట్రాక్టర్ పైకి ఎక్కించగా తలకు తీవ్రంగా గాయపడడంతో ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే బాలుడు మృతి చెందాడని పేర్కొన్నారు. పెద్దంపేట గ్రామంలో విషాదఛాయాలు మేలుకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు శోక సంద్రంలో మునిగిపోయారు. కుమారుడు కళ్ళముందట చనిపోవడంతో కుటుంబసభ్యులు కన్నింట పర్యటమయ్యారు...